17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం | 30 డిసెంబరు 2023 | పేజీలు 13

# కోవిడ్‌తో వ్యక్తి మృతి

## పుట్టపర్తిలో ఘటన

## అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి లో కోవిడ్ తో శుక్రవారం వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పుట్టపర్తి సత్యసాయి బాబా సమాధిని దర్శించుకునేందుకు యూకేకు చెందిన



భాస్కర్ జోషి (79) అనే వృద్ధుడు గత కొద్దిరోజుల క్రితం పుట్టపర్తికి చేరుకున్నాడు. అతనికి కోవిడ్ లక్షణాలు ఉండడంతో వారం రోజుల క్రితం పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. చికిత్స పొందుతూ అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో తొలి కోవిడ్ కేసు మృతి చెందినట్లు అధికార వర్గాలు వెల్లడించా యి. బాబా సమాధిని దర్శించుకు నేందుకు అతను వచ్చినట్లు వారు తెలియజేశారు. ఈ సంఘటనతో అనతపురం జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పై అధికారు లు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తు న్నారు. కోవేట్ విజృంభిస్తున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు పాటించా లని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ సంఘటనతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు అంశాలను పరిగణలోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.



# సూర్య పత్రికలో వచ్చిన అవినీతి కథనాలపై కౌన్సిల్లో చర్చ

- సభ్యులు ధ్వజం
- క్రిష్ణ ... క్రిష్ణ..... అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?
- విచారించి తప్పక చర్యలు తీసుకుంటాం : కమిషనర్

ధర్మవరం మున్సిపాలిటీలో అధికారులు సిబ్బంది చేస్తున్న అవినీతి వల్ల కౌన్సిల్‌కి చెడ్డ పేరు వస్తున్నదని అలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ 'సూర్య' పత్రికలో వచ్చిన కథనాలను ఉటంకిస్తూ కొందరు సభ్యులు ధ్వజమెత్తారు. కొన్ని శాఖల్లో అవినీతి పెచ్చు మీరిపోతోందని వాటికి అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**ధర్మవరం మేజర్ న్యూస్ :**

టౌన్ ప్లానింగ్ సెక్షన్లో ఓ చిరుద్యోగి పై "కృష్ణ... కృష్ణ.... ఇదిగో మీ అవినీతి" అంటూ సూర్య పత్రికలో సాక్ష్యాలతో సహా బయటపెట్టినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ సభ్యులు జెసిబి రమణ అధికారులను ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లోని ఓ సభ్యుడి అవినీతి అరాచకాలు చేస్తుండడం వల్లే చేయి చేసుకోవలసి వచ్చిందని అందుకు ఉద్యోగులంతా ఏకమై తనపైనే కేసులు పెట్టారన్నారు. అదే ఉద్యోగి అధికార పార్టీకి చెడ్డపేరు తెస్తూ భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నా ఎందుకు ఆ చిరుద్యోనికి వత్తాసు పలుతున్నారంటూ ఆయన ప్రశ్నించారు. ఏకంగా పాత్రికేయులతోనే మామూలు వసూలు చేస్తున్నారంటే ఇక్కడ అవినీతి ఏ స్థాయికి ఎదిగిందో మీరే ఆలోచించాలన్నారు. సాక్ష్యాలతో సహా సూర్యపత్రికలో ప్రత్యేక కథనాలు ప్రచురించారన్నారు.

మిగతా 02 ▸▸



క్రీడలు.. శారీరక, మానసికోల్లాసం కల్గిస్తాయి

## జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

### జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2023 ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నిత్యం విధుల్లో బ్యుజీగా ఉండే పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మానసికంగా, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని కల్గిస్తాయని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభిప్రాయపడ్డారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని... నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2023 స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

మిగతా 3లో



# వైకాపా గెలుపునకు ఎంతో కష్టపడ్డాం..

- ఐదేళ్లు ముగుస్తున్నా రూ.10 సంపాదించుకోలేదు
- వైయస్సార్ పార్టీ శ్రేణుల అసంతృప్తి

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజాప్రతినిధులకు, వైకాపా నాయకులకు, కార్యకర్తల కు గ్రామంలో ఎక్కడాఎలాంటి గౌరవం లేదని మమ్ములను ప్రజలు పింఛన్ కావాలి,ఇల్లు కావాలి, భూ సమస్యలు ఉన్నాయని అని ఎవరు అడగడం లేదని వైకాపా నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అగళి మేజర్ న్యూస్**

దీంతో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల్లో జోష్ కనిపించడం లేదు. ఈసారి ఎన్నికల్లో జగన్ చరిష్మా పనిచేస్తుందో లేదో తెలియదు గాని వైకాపా నాయకులు మాత్రం ఎవరు డబ్బులు ఖర్చు పెట్టుకుని వైకాపా అభ్యర్థి గెలుపు కోసం ఎవరు కష్టపడటం లేదు. ఎవరు జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసిన వేయకపోయినా వైఎస్ఆర్ పార్టీ అయినా, తెలుగుదేశం

మిగతా 3లో

కారులో నుండే డ్వాక్రా మహిళలకు ఆదేశాలు ఇస్తున్న నగరపాలక కార్యాలయ కార్యదర్శి, ఇంచార్జ్ ఎం హెచ్ ఓ



# పార్టీ కార్యక్రమాల్లో మునిసిపల్ ముఖ్య అధికారి

- సాధికార బస్సు యాత్రకు దగ్గరుండి మహిళలను పోగు చేసిన వైనం
- ఆగ్రహంలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులు
- నగరంలో ఎక్కడికి అక్కడ పడకేసిన పారిశుద్ధ్యం

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంత నగరపాలక సంస్థలో పారిశు ద్ధ్య నిర్వహణ, నగర ప్రజారోగ్యం, పట్టణ పేదరిక అభివృద్ధికి సంబంధించిన ఓ ముఖ్య అధికారి శుక్రవారం ఓ రాజకీయ పార్టీ కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించాడు. సాధికార బస్సు యాత్రకు సంబంధించి డ్వాక్రా సంఘాలకు సంబంధించిన



మహిళలను పెద్ద సంఖ్యలో పోగుచేసేలా కార్యాలయ కార్యదర్శి ఆదేశాలను పాటిస్తున్న మెప్మా సిబ్బంది, ఇన్చార్జ్ అధికారులు

మహిళలను దగ్గరుండి యాత్రలో పాల్గొని విజయవంతం చేసేలా విధులు నిర్వహించాడు. అందుకు నగరంలోని సీసీ కెమెరాలు సాక్ష్యం. అయితే ఎంతో మంది మున్సి పల్ ఉద్యోగులు ఈ అధికారి అత్యుత్సాహాన్ని తప్పు పట్టారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం కాకున్నప్పటికీ మళ్లీ నగరపాలకలోనే మరికొన్ని సంవత్సరాలు పనిచేసేందు కోసం పాలకుల ఆశీర్వాదం కోసమే ఇవన్నీ చేస్తున్నారని వారు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నా రు. ఇదిలా ఉంటే అసలే అనంతనగరంలో కోవిడ్ కేసులు మళ్లీ నమోదు అవుతున్న సమయంలో పాతకాలపు ప్రభుత్వ జీవోలకు విరుద్ధంగా రాజకీయ పార్టీ నాయకులకు కోవర్టుగా పనిచేస్తున్నా రా? లేక నగరంలో నగరపాలకలో జరిగిన ఆయా అవినీతిలో ( కార్మికుల పనిముట్ల స్వాహా 1.60కోట్ల రూపాయలు, గత కోవిడ్ టైంలో లెక్కకు మించిన బిల్లులు, హద్దులు దాటించి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఖర్చులు) ఇతనికి వాటా ఉందని తెలుసుకొని భయపడుతున్నాడా? అందుకోసమే పాలకులు చెప్పిన ప్రతిదీ చేస్తున్నాడా? ఒకవైపు కార్మికులు ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లి అనంత నగరం చెత్త మయమైనా ఏమి పట్టకుండా కనీసం పనులకు పోయేలా వారిని బుజ్జగించకుండా బస్సు యాత్ర విజయవంతం కోసం పడిన పాట్లు అన్ని ఇన్ని కాదని తెలిసింది. ఏదేమైనా జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటివారిని ప్రోత్సహిస్తారా? చర్యలకు సిఫారసు చేస్తారా? లేక మరికొందరు ఉద్యోగులను ఇలాగే రాజకీయ పార్టీ నాయకులకు పని చేయండి అని వదిలేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు : ఆర్‌డిఓ

**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్ డి.ఓ) వాకా శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం గుత్తి పట్టణ సమీపంలో గుత్తి రెవిన్యూ సర్వెనెంబర్ 727..728 కొత్తపేట రెవిన్యూ 413 సర్వే నెంబరు లోని విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయినట్లు అందిన సమాచారంతో ఆర్‌డి.ఓ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొవాలని స్వాధీనం చేసుకున్న వాటిని విక్రయించిన చట్టరీత్యా నేరం అన్నారు. అలాంటి చర్యలు చేపడుతమన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి తహశీల్దార్ మహబూబ్ బాషా, మండల సర్వయర్ శేషాసాయి, విఆర్వో పవిత్ర తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విజయవాడ దుర్గమ్మ గ్రామోత్సవం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి ఘనంగా అభిషేకాలు, అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద నుంచి ప్రత్యేక రథంపై అమ్మవారి మాల ధరించిన వారు గ్రామోత్సవం నిర్వహించారు. పురవీధుల గుండా మాల ధరించినవారు నృత్యాలు చేస్తూ అమ్మవారి ఊరేగింపు సాగించారు. భక్తులు అమ్మవారికి ఫలాపుష్పం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామానికి చెందిన అనంతమ్మ సుధాకర్ రెడ్డి దంపతుల కుమారుడు కోటేశ్వర్ రెడ్డి, హేమలత వివాహానికి శుక్రవారం మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణమండపంలో జరుగుతున్న వివాహానికి టిడిపి నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు నెంబర్ వన్ కాంట్రాక్టర్ చౌవా గోపాల్ రెడ్డి, ఈసీ సెల్ కన్వీనర్ గండికోట లక్ష్మణ్, టిడిపి మండల కన్వీనర్ నర్సింలు, ఎంపీటీసీ ఆది, ఏపీ ఫైబర్ నెట్వర్క్ అలవకుండా చందు పాల్గొన్నారు.



## మద్యం తాగుతున్న వారిపై కేసు నమోదు

యాడికి, మేజర్ న్యూస్ మండల పరిధిలోని రాయల్ చెరువు గ్రామ పరిసర ప్రాంతాల్లో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవిస్తుండగా శుక్రవారం యాడికి ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వారిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**సమగ్ర శిక్ష ఉద్యోగులకు జిల్లా జేఏసీ చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాల ని శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టరేట్ నుంచి ర్యాలీగా బయలుదేరి ప్రాజెక్ట్ కార్యాలని పెద్ద ఎత్తున ముట్టడి చేశారు. అనంతరం అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వరప్రసాద రావుకు వినతిపత్రం అందజేశా రు. ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు మద్దతు తెలియజేశారు. పదవరోజున జిల్లావ్యాప్తంగా కేజీబీవీ ఉద్యోగులు, ఎంఆర్సి కార్యాలయాలు మూసివేసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మండల లెవెల్ అకౌంటెంట్లు, సిఆర్‌పి లు, మెసెంజర్ లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు , ఐఆర్టీలు, సైట్ ఇంజనీర్లు, డిపిఓ సిబ్బంది మరియు కేజీబీవీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆర్లపరెడ్డి, నవీన్, బసవరాజు, సిఆర్పి నాయకులు సువర్ణ, అంబరీష్, అశోక్, ఎం ఐ ఎస్ నాయకులు చిరంజీవి మండల్ లెవెల్ అకౌంటెంట్ శ్రీదేవి, నజియా, సైట్ ఇంజనీర్లు నరేంద్ర , వసీం, కేజీబీవీ ఉద్యోగులు నాగరత్న, రాజేశ్వరి, వాణి, హంపమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమ్మెకు న్యూ డెమోక్రసీ పార్టీ సంపూర్ణ మద్దతు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెరడేసన్(సిఐటియు), నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల నుండి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు నిరవధికంగా చేస్తున్న సమ్మెకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, పట్టణ కార్యదర్శి చిన్నా స్థానిక మున్సిపల్ కార్యాలయం గేటు దగ్గర కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరం దగ్గరికి వెళ్లి సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 46 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు తమ విధులను బహిష్కరించి తమ న్యాయమైన డిమాండ్లు మున్సిపల్ కార్మికులందరిని పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం (మినిమం రూ.26,000వేలు) ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్, మరణించిన కార్మికులకు బీమా చెల్లించాలని, రిటైర్మెంట్ పేరుతో తొలగించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని తదితర 13 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగినది. వీటిని పరిష్కరించమని వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుండి వివిధ పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదని తప్పని పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు రోడ్ల మీదికి రావడం జరిగినది. కరోనా కాలంలో ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటించిన కాలంలో మునిసిపల్ కార్మికులందరూ తమ ప్రాణాలను పణంగా పెట్టి 24 గంటలు విధులు నిర్వహించినారని ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన వారి సమస్యలను మాత్రం ఇప్పటివరకు పరిష్కరించలేదు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న జీతాలు సరిపోక వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా వారికి అందించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి డిమాండ్లు అన్నిటిని వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారత కార్మికుల సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు ) జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర ఐఎఫ్‌టియు పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు కమిటీ సభ్యులు జిలాన్, భాష, షేక్షావలి, ప్రతాప్, నారాయణ, నారాయణస్వామి, సుధాకర్, హనుమంతు, శ్రీనివాసులు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్య పత్రికలో వచ్చిన అవినీతి కథనాలపై కౌన్సిల్లో చర్చ

మొదటి పేజీ తరువాయి

నా పైన చర్యలు తీసుకున్నప్పుడు అటు పార్టీకి చెడ్డ పేరు తెస్తూ ఇటు ప్రజలపై పడి దోచుకు తింటున్నా ఆ ఉద్యోగిపై ఎందుకు చర్యలు చేపట్టలేదు అంటూ కమిషనర్ ను నిలదీశారు. పత్రికలో వచ్చిన కథనాలను ఎప్పటికప్పుడు విచారించి తప్పులు చేసినట్లు నిరూపణ అయితే వెంటనేచర్యలు తీసుకున్నట్లయితే భవిష్యత్తులో ఇలాంటి అవినీతికి చోటుండదన్నారు. దీంతో కమిషనర్ జోక్యం చేసుకొని కథనాల పై విచారించి తప్పక చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చాడు. అనంతరం కౌన్సిల్లో ప్రత్యేక బడ్జెట్లు మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టారు. 2023 -2024 సంవత్సరానికి 50 కోట్ల 71 లక్షలా 98000 వేలు అంచనా ఉండగా మిగులు బడ్జెట్ రూ.5 కోట్ల 28 లక్షల 67,510వేలు తేలింది. 2024 -2025 సంవత్సరానికి సంబంధించి 76 కోట్ల 82 లక్షల 34 వేల రెండు వందల యాభై తొమ్మిది అంచనా ఉండగా మిగులు బడ్జెట్ కోటి 34 లక్షల 38వేల263 రూపాయలు తేలింది. మునిసిపాలిటి లో జరిగిన అభివృద్ధిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి చెందడం వెనుక ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కృషి మరువలేనిదని పలువురు సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ లు కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తులకు అన్నదానం

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండల కేంద్రము నందు వైసిపి సీనియర్ నాయకులు తొండే వెంకటేశులు స్వామి వరుసగా 18వ పడి గురు స్వామి అయప్ప మాల ధరించడం జరిగింది. గురుస్వామి స్వగృహం నందు అయప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి అయప్ప భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నూరస్వామి, అనంతపురం జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్థి చంద్ర, సర్పంచ్ ఓబులాపురం మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యులు ఏర్రిస్వామి, వైసిపి సీనియర్ నాయకులు సింగాడి జగదీశ్, గొల్ల సురేష్ స్వామి, వైస్ సర్పంచ్ కరిడి మల్లికార్జున, సింగాడి మంజు, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా గెలుపునకు ఎంతో కష్టపడ్డాం..

మొదటి పేజీ తరువాయి

పార్టీ అయినా ప్రతి సంక్షేమ పథకాలను సులభంగానే వాలంటీర్ల ద్వారా ప్రజలు లబ్ధి పొందడంతో వైకాపాకు మనమెందుకు కష్టపడాలని ఆలోచిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ వారికి సైతం జగనన్న ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు చాలా సులభంగా ఇంటి వద్దకే వచ్చి చేరుతుండడంతో



రాజకీయాలతో తమకేమీ పని లేదన్నట్లుగా వైకాపా నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి ఐదేళ్లు ముగుస్తున్న గ్రామంలో ఏ ఒక్క కార్యకర్త గాని,నాయకుడు గాని ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సైతం 10 రూపాయలు సంపాదించు కోలేని పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి ప్రభుత్వం మళ్లీ తమకు కావాలా? అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి తరుణంలో వైకాపా జెండాలు మోసిన ఒక్కటే, తెలుగుదేశం పార్టీలో తిరిగినా ఒక్కటేనని ఎన్నికలు వస్తే తమ ఓటును వైకాపా పార్టీకే వేసుకుని సైలెంట్ గా ఇంట్లో కూర్చోవడమే బెటర్ అని ఏ నలుగురు వైకాపా నాయకులు కలిసిన ఇదే మాట బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి సర్పంచ్ ఎన్నికల్లోను,ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లోను గెలుపొందితే ఈ ఐదేళ్లలో ఖర్చుపెట్టిన డబ్బులకు వడ్డీలు చెల్లించుటకు సైతం ఈ ప్రభుత్వంలో సంపాదించుకోలేదని ఈ ప్రభుత్వంపై ఎక్కువ మంది వైకాపా నాయకులు ప్రజా ప్రతినిధులు సొంత పార్టీ వారే విమర్శిస్తూ ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం వైకాపా కార్యకర్తలు నాయకులకు, సంపాదించుకోవడానికి ఎలాంటి కాంట్రాక్ట్ పనులు ఇప్పటివరకు ఇవ్వలేదు. కొంతమంది సర్పంచులు సాహసించి కాంట్రాక్ట్ పనులు చేస్తే ఇప్పటివరకు బిల్లులు కావడంలేదని ఈ ప్రభుత్వ హయాంలో ఎందుకు ప్రజా ప్రతినిధిగా ఎందుకు అయ్యానా అన్న బాధ చాలామంది నాయకులను వెంటాడుతోంది. కనీసం వాలంటీర్ కు ఉన్న గౌరవం కూడా మాకు లేదని చాలామంది ప్రజాప్రతినిధులు విమర్శిస్తుండడం నగ్న సత్యం. మరి సాధారణ ఎన్నికలకు రెండు నెలలు ముందుగానైనా వైకాపా కార్యకర్తలు నాయకులకు కాంట్రాక్ట్ పనులు ఇచ్చి సంపాదించుకోవడానికి అధిష్టానం ప్రత్యేక చొరవ తీసుకుంటుందో లేదోనని ఎదురు చూడడం వైకాపా నాయకుల వంతైంది. ఏది ఏమైనా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధిష్టానం ప్రత్యేక చొరవ తీసుకొని వైకాపా నాయకులకు కాంట్రాక్టు పనులు ఇచ్చి ఆర్థికంగ ఆదుకుంటూ వారిలో జోష్ పెంచుతుందో లేదో వేచి చూడాల్సిందే.

# బాల్య వివాహాలతో ఉన్నత భవిష్యత్తుకు దూరం

**రాయదుర్గం టౌన్ న్యూస్** :ఛేంజ్ ఫర్ సొసైటీ టీం మాస్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో



రాయదుర్గం ప్రభుత్వ బాలికల కళాశాలలో ఆడపిల్లల వ్యక్తిగత పరిశుభ్రత, మరియు బాల్య వివాహాలు, ఆడపిల్ల ఉన్నత చదువుల పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై మాస్ ఎడ్యుకేషన్ బృందం వివరించారు. బాల్య వివాహాల వల్ల బలి అవుతున్నా ఆడపిల్లల భవిష్యత్తు గురించి వివరించారు.. ఉన్నత చదువుల పై అవగాహన కల్పిస్తూ ఉన్నత చదువుల వల్ల గొప్ప స్థాయిలో ఉన్న మహిళలను ఉదాహరణగా చూపుతూ అవగాహన కల్పించారు.. తదనంతరం ఎక్కడైనా విధ్యార్ధులు ఆర్థిక పరిస్థితి బాగా లేకుండా ఉంటే మా సంస్థ తరుపున చదువుకు సాకారం అందిస్తామని తెలిపారు..మీ చుట్టూ ఎవరైనా యాచకులు ఉంటే వారి ధీన పరిస్థితిని బట్టి వాళ్ల సమాచారం అందిస్తే మా వంతు భోజనం, దుప్పట్లు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఛేంజ్ ఫర్ సొసైటీ టీం కేపిదొడ్డి మంజునాథ్, అనిత, రోజ, భారతీ, విధ్యార్ధి నాయకులు అంజి, కుమార్, మాస్ ఎడ్యుకేషన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# 31న గ్రూప్ 2 ప్రిలిమ్స్ మోడల్ టెస్ట్, మెటీరియల్ పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్**: డిగ్రీ పాసైన, డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతూ గ్రూప్ 2 ఉద్యోగాల నోటిఫికేషన్‌కు వాల్మీకి , బోయ విద్యార్థులకు ఈనెల 31న, శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక ఉన్నత పాఠశాలలో ఉదయం 9:30 నుండి నుండి 12:30 మధ్య ఉచితంగా గ్రూప్ 2 ప్రిలిమ్స్ మోడల్ టెస్ట్ నిర్వహణ,మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ సి అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి చైతన్య కుమార్, జిల్లా కోశాధికారి జి. పవన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిపుణుల పర్యవేక్షణ లో నూతన సిలబస్ కు అనుగుణంగా ప్రశ్నాపత్రం,మెటీరియల్ తయారు చేయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వాల్మీకి బోయ విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది... అవినీతిపరులకు సంకెళ్లే..



**అనంతపురం, మేజర్ న్యూస్** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకుండా సమయాన్నంతా వృధా చేసి సమయం అయిపోయే ముందర లేనిపోని, ప్రగడపాలు పలికి మరల అధికారం చేపట్టడానికి ప్రజల ముందుకు వస్తున్నారని గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆర్ జితేందర్ గౌడ్ జనసేన పార్టీ నాయకులు పామిడి మండలం జి కొట్టాల కలాపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ గడపగడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు గతంలో ఎన్నో అమలు చేశారు ఇప్పుడు కానీ అదే విధంగా అధికారంలోకి వస్తే రైతులకు మహిళలకు నిరుద్యోగులకు వ్యాపారస్తులకు అనేక సంక్షేమ పథకాలు మొదలుపెడతామని ముందే హామీల పత్రంలో చూపిస్తూ ఏవైనా మేము ఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు కాకపోతే ఆరోజు కాలర్ పట్టుకుని విధంగా ముందే ప్రజల ముందుకు వెళుతున్నటువంటి నారా చంద్రబాబునాయుడు ని 2024 లో ముఖ్యమంత్రి చేస్తే మనతో పాటు మన కుటుంబం మన రాష్ట్రం బాగుపడటం ఖాయమన్నారు అంతేకాక సంకీర్ణ ప్రభుత్వం అమలవుతుంది అమలాపురం వెంటనే అవినీతిపరులకు సంకెళ్లు వేయడం ఖాయమని జితేందర్ గౌడ్, మరియు జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు. ఏది ఏమైనా అధికారంలోకి వస్తే అన్ని గ్రామాలలో రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించి తీరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ తేజ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేశులు, పార్టీ నాయకులు రాజేష్ నాయక్, జింకల సంజీవ, వడ్డే ఆనంద్, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ధనుంజయ, ఓబులేష్, సూర్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన మంజునాథరెడ్డి, చెన్నకేశవ రెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్** : గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్కలూరు వెంకట్రామిరెడ్డి కుమారుడు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతు, శుక్రవారం మరణించిన సంగతి తెలిసినదే. విషయం తెలుసుకున్న మంజునాథరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ కుటుంబం సభ్యులు అధైర్య పడకండి అండగా ఉంటాది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న వారికి ఏ కష్టం వచ్చినా, నియోజకవర్గ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటారు. ఎవరు అధైర్య పడగలను భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మిక సంఘం ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : మున్సిపల్ జేఏసీ కన్వీనర్ మామిళ్ళ సుబ్బరాయుడు నాయకులతో, మున్సిపల్ శాఖ మంత్రి ఆది మూలప సురేష్‌తో గురువారం రెండోసారి సుమారు 6 గంటలసేపు చర్చలు జరిగి విఫలమవడంతో అందుకు నిరసనగా శుక్రవారం గుంతకల్లు పట్టణ మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు స్లోగన్లతో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి జె నరసయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సంఘం అధ్యక్షులు వీరభద్ర స్వామి, జిల్లా ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు సురేష్, సంగం అధ్యక్షుడు కొండయ్య మాట్లాడుతూ నెల క్రితమే డిసెంబర్ 27వ తారీఖు లోపల డిమాండ్లను పరిష్కరించకపోతే 27వ తారీకు నుండి సమ్మెలోకి పోతామని ఏఐటీయూసీ జేఏసీ 21 డిమాండ్లతో కూడిన వినతిపత్రం శాఖ మంత్రులు కు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం స్పందించకపోగా దశలవారీగా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని చెప్పడంతో ప్రభుత్వం రెండవసారి చర్చలకు పిలిచి సుమారు 6 గంటల పాటు చర్చలు జరిగిన విఫలమవడంతో రాష్ట్రవ్యాప్తంగా 29, 30 తేదీలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని




రాష్ట్ర జేఏసీ పిలుపుతో పొట్టి శ్రీరాములు సర్కిల్ దగ్గర మానవహారం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మునుపు ఒక్కసారి అవకాశాన్ని వైయస్సార్ పార్టీకి ఇవ్వండి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అనే పదమే లేకోకుండా ఎపి రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేస్తామని కార్మిక లోకానికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే ఆరో తారీకు నుండి పారిశుద్ధ సంఘాల జేఏసీ సమ్మె ఉన్న కార్మికులతో పాటు 30వేల మంది కార్మికులు సమ్మె పట్టబోతారని మరోసారి రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న, రమేష్ ,వాసు, శ్రీనివాసులు, రామాంజనమ్మ, లీలావతి, మహాలక్ష్మి, చిట్టెమ్మ, మాధవి, అనంతమ్మ, ఓబులమ్మ, లక్ష్మన్న, శ్రీనివాసులు, కార్తీక్, రవికుమార్, మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన

**- మండల వైద్యాధికారి వేణు కార్తికేయ**



**శెట్టూరు, మేజర్ న్యూస్** : మండల కేంద్రం నందు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారి వేణు కార్తికేయ గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 12వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి బృందంలో ఒక ఆశా వర్కర్ మరియు మగవాలంటీర్ కలిసి ప్రతి ఇంటిని సందర్శించి ఇంటిలో గల సభ్యులను కుష్టు వ్యాధికి సంబంధించినటువంటి లక్షణాలను కలిగిన వ్యక్తులను పరీక్షించి ప్రతి ఒక్కరికి కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు స్పర్శ లేని మక్షలు మందమైన మెరిసే జిడ్డు గల చర్మం బత్తాయి తొక్క లాగా ఉండటం చెవులపై వీపుపై ఎదపై నొప్పిలేని బుడిపెలు ఉండటం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం కనురెప్పలు మూతపడకపోవడం ముక్కులో నుంచి రక్తం కారడం అరచేతులు అరికాలు స్పర్శ కోల్పోవడం దీర్ఘకాలికంగా మానని గాయాలు ఉండటం చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించకపోవడం చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం లాంటి వాటిలో ఏ లక్షణం ఉన్న కుష్టి వ్యాధి కావచ్చు కాబట్టి పైన తెలిపిన ఏ లక్షణాలు అయినా ఉన్నటువంటి వ్యక్తిని పరీక్షించి కుష్టి వ్యాధిని పరిక్షించడం జరుగుతుందని అన్నారు. ఒకవేళ ఉన్నట్లయితే భయపడాల్సిన అవసరం లేదని అన్ని గవర్నమెంట్ ఆసుపత్రులలో మందులు ఉచితంగా లభిస్తాయన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి ఆరు నెలల నుండి 12 నెలల్లోపు క్రమం తప్పకుండా చికిత్స తీసుకున్నట్లయితే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. వ్యాధిని తొందరగా గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే అంగవైకల్యాన్ని పూర్తిగా నిరోధించవచ్చని అన్నారు. సమాజంలో కుష్టి వ్యాధిగ్రస్తులను అందరితో సమానంగా చూడాలని వారిపై వివక్ష చూపరాదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు, ఆటలు... శారీరక, మానసికోల్లాసం కల్గిస్తాయి

మొదటి పేజీ తరువాయి

ఈ స్పోర్ట్ మీట్లో జిల్లాలోని సబ్ డివిజన్లు, ఆల్ వింగ్స్ కలిపి 7 బృందాలు పాల్గొన్నాయి. ముందుగా... స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభమయినట్లు సంకేతంగా కాగడా( జ్యోతి) వెలిగించారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభ సూచికగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. ఆ తర్వాత ఎస్పీ గారు మాట్లాడారు. ఆయన మాటల్లోనే... గౌరవ డిజిపి ఆదేశాల మేరకు ప్రతీ సంవత్సరం స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహిస్తున్నాం. పోలీసులు నిత్యం బ్యుజీగా ఉండటం, ఒత్తిడికి గురవుతున్న సిబ్బందికి ఈ స్పోర్ట్స్ %డ% గేమ్స్ మీట్ ఎంతో మానసికోల్లాసాన్ని ఇస్తుంది. హోదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుంది. చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఒక పని కోసం అందరూ కలసి శ్రమించే తత్వం అలవడుతుంది. సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతుంది. సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి సవాళ్లనైనా సులువుగా ఎదుర్కోవచ్చు. పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుడ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యం. ఈ స్పోర్ట్ అండ్ గేమ్స్ వల్ల ఇవి మెరుగుపడుతాయి. సిబ్బంది ఆరోగ్యానికి ఇవి కొలమానం కావాలి. వచ్చే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కు మరింత మెరుగైన ఆరోగ్యంతో పాల్గొనేలా సిద్ధం చేసుకోవాలి. స్పోర్ట్ అండ్ గేమ్స్ లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ నిబద్ధత కల్గి ఉండాలి. ఇదే మాదిరిగానే నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించవచ్చు. తద్వారా పోలీసుశాఖకు కూడా మంచి పేరు వస్తుంది. పోలీసుశాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణను ఇవి మరువనీయవు. జిల్లాలో నిర్వహించే క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, శివప్రసాద్, రమణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత

**డి హీరేహాల్, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాలు మేరకు డి హిరేహాల్ మండలం పరిధిలోని పులకుర్తి గ్రామము నందు చాకలి నీలకంఠ అనే వ్యక్తి వైయస్ఆర్ భీమా పథకంలో సభ్యులుగా ఉండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. వైయస్ఆర్ భీమా పథకం ద్వారా రూ.1లక్షలకు అర్హులుగా గుర్తించి మట్టి ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలను నామినీ అయిన ఆయన భార్య మాధవి చేతికి అందజేయడం జరిగింది. ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా, నిన్న గురువారం ఉదయం మృతి చెందాడు విషయం తెలుసుకున్న మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మృతుని స్వగృహానికి చేరుకొని నివాళులర్పించి



కుటుంబ సభ్యులను ఓదార్చారు. వైయస్ఆర్ భీమా పథకం మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసానిస్తుందని, శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ భీమా తక్షణ సహాయం కింద రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య, అంజనేయ, రామన్న, చిదానంద, జయరామ్, బసప్ప, వాలంటీర్లు పంపాపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చండి

# మహాప్రభో అంటున్న...

## మున్సిపల్ కార్మికులు మరియు అంగన్వాడీల విజ్ఞప్తులు అరణ్య రోదనగానే మిగిలాయి

### జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీల సమస్యలపై వైకాపా సర్కార్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ వారు చేస్తున్న నిరావరిక దీక్షలకు మద్దతుగా గుంతకల్లు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ పట్టణాధ్యక్షుడు బండి శేఖర్ అధ్యక్షతన సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల అంటే ఎంతో ప్రేమ అభిమానాలు కురిపించి, వారి వృత్తి పట్ల ఎంతో గౌరవం ప్రదర్శించిన సీఎం జగన్ గత నాలుగున్నర సంవత్సరంలో వారికి చేసింది ఏమైనా ఉందా అంటే లేదనే సమాధానం వస్తుంది. ఆయన ఇచ్చిన అనేక హామీల్లో ఒక్కటంటే ఒక్కటి అమలు చేయలేదు ఇచ్చిన హామీలు నెరవేర్చవయ్యా మహాప్రభువు అంటున్న మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీల విజ్ఞప్తులు అరణ్య రోదనగానే మిగిలాయి. ప్రతిపక్ష నేత హోదాలో మన ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తాం, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని నమ్మ పలికారు. అంగన్వాడీలకైతే తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తాను అని ప్రగల్భాలు పలికారు. ముఖ్యంగా పారిశుద్ధ కార్మికులు చేసే పనులు ఎవరూ చేయలేరు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేస్తున్న కార్మికుల కాళ్ళు మొక్కి ఆశీర్వాదం తీసుకోవాలి అని చెప్పిన జగన్ కనీసం వాళ్ళ కన్నీళ్లు కూడా తుడవ లేదని ఆయన ప్రశ్నించారు. మన జనసేన, టిడిపి సంకీర్ణ ప్రభుత్వం ద్వారా వీళ్లందరి న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యక్రమాల నిర్మాణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్.కృష్ణ సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, విజయ్ కుమార్, పామయ్య, ఆటో రామకృష్ణ, బార్మశాల శేఖర్, మంజునాథ్, కత్తులగేరు అంజి, అమర్నాథ్, రమేష్ రాజ్, కొనకొండ్ల శివ, ఆటో కృష్ణ, రామకృష్ణ, శివకుమార్,ఆటో బాషా, దాదు, అనిల్, వెంకీ, సత్తి తదితరులు పాల్గొన్నారు.





# సామాజిక సాధికారత అంటేనే జగనన్న

- దేశ చరిత్రలోనే మైనార్టీలకు రాజకీయంగా, ఆర్థికంగా ఇంత మేలు చేసిన నాయకుడు లేడు : డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా
- ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు సంక్షేమపథకాల్లో పెద్దపీట : మంత్రి ఉషాశ్రీచరణ్
- బడుగు,బలహీన వర్గాల సామాజిక స్థాయి, ఆర్థికస్థాయిని పెంచారు జగనన్న : మాజీ మంత్రి పేర్నినాని
- కుల,మత,ప్రాంతాల వివక్ష లేకుండా సాగుతోంది జగనన్న పాలన : ఎంపీ తలారి రంగయ్య
- సంక్షేమానికి అసలు సిసలు అర్థం చెప్పిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి : ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి
- జగనే మన నమ్మకం. జగనే మన భరోసా : ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతమైంది. అలాగే సాయంత్రం జరిగిన బహిరంగ సభ ఉత్తేజంగా సాగింది. సభ ప్రారంభానికి ముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మంత్రి ఉషా శ్రీచరణ్, మాజీమంత్రి పేర్నినాని, ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రసంగించారు. వీరితో పాటు సభలో స్థానిక సంస్థల ఛైర్మన్లు, కార్పొరేటర్లు, సర్పంచులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు. కానీ ఇప్పటిదాకా సామాజిక సాధికారత అన్నది ఒక నినాదంగానే మిగిలిపోయిందన్నారు. రాజకీయపదవులు, అధికారపదవులు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు కాదనుకున్న బాబులాంటి పాలకుల్ని చూశాం. కానీ నేడు జగనన్న ..ఆ వర్గాల వారే ఆయా పదవుల్లో ఉండాలంటూ ..పదవులు ఇచ్చారు. మహిళల స్వావలంబన కోసం జగనన్న అనేక పథకాలు తీసుకొచ్చారు. ప్రతి మహిళను తన స్వంత అక్క,చెల్లెమ్మలుగా భావించే జగనన్న ..అన్నింటా వారికి యాభై శాతం భాగస్వామ్యం కల్పించారన్నారు.

మంత్రి ఉషా శ్రీచరణ్ మాట్లాడుతూ సాధికారతకు నిదర్శనం సామాజిక సాధికార బస్సుయాత్ర అని తెలిపారు. జగనన్న ఎప్పుడూ కూడా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలలలో పెద్దపీట వేస్తూన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. మాజీమంత్రి పేర్నినాని మాట్లాడుతూ సామాజిక సాధికార ఉత్సవం ఎందుకు చేసుకుంటున్నామంటే..ఈరోజు జగనన్న పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీలకు ఎంతో మేలు జరిగింది కాబట్టి వారు ఓర్వ లేక ఇస్తానుసారంగ మాట్లాడుతున్నారని ఆయన వెల్లడించారు. జగనన్నకు ఓట్లేసినందుకు ఈరోజు మనకు ఎన్నో పదవులు ఇచ్చారు అని తెలియజేశారు.

ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్లు పెట్టి..వారి పిల్లల తలరాతలు మార్చారు వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు అని తెలిపారు. డ్వాక్రా మహిళల్ని చంద్రబాబు మోసం చేస్తే..వారికి ఇచ్చిన హామీని నెరవేర్చి, వారికి మేలు చేశారు. ఆర్థిక స్వావలంబన సాధించిన ప్రతి మహిళా...సీఎంను స్వంత అన్నయ్యలా భావిస్తోంది అని తెలిపారు.

ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ వెనుకబడిన కులాలకు పెద్దపెద్ద పదవులు ఇచ్చి .. సామాజిక సాధికారతను నిర్వచించి చూపారు సీఎం వైఎస్ అని తెలిపారు. జగనన్నకు అధికారం రావడం వల్లే మనకందరికీ సాధికారత వచ్చిందన్నారు. ఎప్పుడు అవకాశం వచ్చినా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు మేలు చేయడంలో జగనన్న వెనుకంజ వేసిన రోజే లేదు అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూఅంబేద్కర్ కోరుకున్న సామాజిక సాధికారతను నిజం చేసి చూపారు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. బడుగు,బలహీనవర్గాలకు, మైనార్టీలకు సామాజిక సాధికారతను సొంతం చేశారు. సామాజిక న్యాయానికి సరైన అర్థం చెప్పారు అని తెలిపారు. ఒక్క అనంతపురంలోనే రెండువేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ఇలా ప్రతి వర్గానికి వందల కోట్లు అందించడం ద్వారా వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు అని తెలిపారు.

ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ చైతన్యవంతమైన నేల అనంతపురం. తరిమెల నాగిరెడ్డి, నీలం సంజీవరెడ్డి లాంటి మహామహా నాయకులను తయారుచేసిన నేల ఇది అని తెలిపారు. 2019లో జగనన్నను నమ్మి ఓట్లేస్తే..రూ.2.4లక్షల కోట్లను బడుగు,బలహీన, పేదవర్గాలకు నేరుగా అందించారాయన అని తెలియజేశారు. ఈరోజు అనంతపురంలో ఎక్కడ చూసినా, జనం కనిపించడం..జగనన్న మీద మీకున్న అభిమానానికి నిదర్శనం అని అన్నారు.



## రసవత్తరంగా సాగిన పోలీసు క్రీడలు, ఆటలు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ప్రారంభమైన జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ పోటీలు రసవత్తరంగా సాగాయి. పురుషుల విభాగంలో 800 మీటర్ల పరుగు, 4%ఇ%4 రిలే, జావెలిన్ త్రో, హైజంప్, కబడ్డీ, హ్యాండ్ బాల్ ... మహిళల విభాగంలో జావెలిన్ త్రో, కబడ్డీ, 50 మీటర్ల పరుగు, మ్యుజికల్ ఛేర్ ఆటలు నిర్వహించారు. జిల్లాలోని సబ్ డివిజన్లతో కలిపి 7 బృందాల సభ్యులు మరియు జిల్లా పోలీసు కార్యాలయం మినిస్టిరియల్ సిబ్బంది ఈ క్రీడలు, ఆటల్లో పాల్గొన్నారు. విజేతలకు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు రోజున జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చేతుల మీదుగా బహుమతులు, మెమొంటోలు అందజేశారు.



ఈకార్యక్రమంలో త్రీటౌన్ సి.ఐ ధరణీ కిశోర్, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, డిపిఓ ఏ.ఓ శంకర్, బి సూపరింటెండెంట్ సావిత్రమ్మ, ఎస్సై సుధాకర్ యాదవ్, ఆర్ ఎస్ ఐ లు రమేష్ నాయక్, బాలాజీ నాయక్, మగ్బుల్, ప్రవీణ్ కుమార్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గోపీకృష్ణ, నందకుమార్, శివ, జిల్లా పోలీసు అధికారుల సంఘం సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, శివ ప్రసాద్, రమణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌టియు వజ్రోత్సవాలను జయప్రదం చేయండి

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్(ఎస్‌టియు ఎపి)75 వసంతాలు పూర్తి అయిన శుభ సందర్భంగా జనవరి 12, 13వ తేదీలలో జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా వజ్రోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు కృష్ణమూర్తి, కుందుర్పి మండలం ఎస్‌టియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన సముదాయంలో ఎస్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్టప్ప చేతుల మీదుగా వజ్రోత్సవ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జి చెన్నరాయప్ప, జిల్లా ఉపాధ్యాయ వాణి, కన్వీనర్ హనుమంతప్ప, కుందుర్పి మండల అధ్యక్షులు వై రాజు, ప్రదాన కార్యదర్శి కె రేవణ్ణ, మండల సీనియర్ నాయకులు శివలింగప్ప, జె క్రిష్ణమూర్తి, గురుస్వామి, కె తిప్పేస్వామి, మంజునాథ, పిఇటి వీరేష్, పిడి శివకుమార్ పాల్గొన్నారు.

## ‘ఆడుదాం ఆంధ్ర’ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా 67 మ్యాచులు : ఎంపిడివో రామచంద్ర



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల వ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడా మైదానాలలో మన రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబాడీ, క్రికెట్, అన్ని క్రీడల్లో మొత్తంగా 67మ్యాచులు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా శుక్రవారం రోజుకి 52మ్యాచులు పూర్తయ్యాయని, మిగిలిన మ్యాచ్లు జనవరి మూడో తేదీ లోపల పూర్తి అవుతాయని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం వారు ప్రతిభను చాటుటకు ఆడదాం ఆంధ్ర ఒక చక్కటి కార్యక్రమము అని, దానితోపాటు క్రీడల వల్ల శారీరిక వ్యాయామం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. అనంతరం వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని సచివాలయం 1, 2 పరిధిలో నాలుగు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, సంధ్య, మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరుకున్న సామాజిక తనిఖీ బృందం

రొళ్ల, మేజర్, న్యూస్ : మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై తనిఖీ లు నిర్వహించడానికి ఎస్ఆర్పీ కాంతయ్య ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం శుక్రవారం మండల కేంద్రం కార్యాలయంకు చేరుకున్న ట్లు ఏపీఓ ఓబులప్ప తెలిపారు. 2022 ఏప్రిల్ 1 నుండి 2023 మార్చ్ 31 వరకు రూ. 4.80 కోట్లకు పనులు నిర్వహించారు. ముందుగా రికార్డులు స్వాధీనం చేసుకుని మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించి అనంతరం క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించనున్నారు. ఆ తరువాత వారం రోజుల పాటు నిర్వహించిన తనిఖీలో దుర్వినియోగం, సద్వినియోగం తదితర వాటిని చదివి వినిపించి గ్రామ సభలో అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం ఉన్నతధికారుల సమక్షంలో మండల కేంద్రంలో ప్రజా వేదిక నిర్వహించి తనిఖీలో వెల్లడైనాఅంశాలను డీఆర్పీపీ లు వివరించానున్నారు.

## ఎంపీటీసీలు, సర్పంచులు పదవులకు రాజీనామాలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి రానున్న ఎన్నికల్లో టికెట్ నిరాకరిం చడంతో ఎంపీపీ, సర్పంచులు, ఎంపి టిసిలు తమ రాజీనా మాలు చేశారు. శుక్ర వారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యా లయం నందు మండల రాజకీయ నాయకులం తా కలసి ముకుమ్మడి రాజీనామాలు చేయా లని తీర్మానించుకొని ఎంపీడీవో ఆదినారా యణ కు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే పని తీరు బాగా ఉందని, మండలంలో మారు మూల గ్రామాలకు సైతం రోడ్లు వేసిన ఘనత ఎమ్మెల్యేకి చెందుతుందన్నారు. వైసిపి కంచుకోటగా ఉన్న కదిరి నియోజ కవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి కి టికెట్ ఇచ్చినట్లయితే అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని నాయకులు, ఎంపీపీ రాము, రంగారెడ్డి, కేశవరెడ్డి, రాఘవయ్య, శామీర్ భాష , సుభహాన్, తిరుమల నాయుడు పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవంలో హుండీ ఆదాయం లెక్కింపు



మడకశిర మేజర్ న్యూస్ : ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతూ పరిడవిల్లుతూ వస్తున్న జిల్లేడు గుంట ఆంజ నేయ స్వామి భక్తహళ్లి లక్ష్మీనర సింహస్వామిల గడిచిన 5 రోజులుగా జరుగుతు వచ్చిన బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిసాయి. బ్రహ్మోత్సవాల ను పురస్కరించుకొని రాష్ట్ర , రాష్ట్రేతర ప్రాం తాల నుండి తరలివచ్చి తమ ఆరాధ్య ఇష్టదైవా లను భక్తులు దర్శించుకుని నగదు , నగలు మొక్కుబడి రూపంలో మొక్కులు చెల్లిం చుకున్నారు. ఈ నేపథ్యంలోని ఉత్సవాల ముగింపులో భాగంగా ఆఖరి రోజున ఆంజనేయ స్వామి లక్ష్మీ నరసింహ స్వామిల దేవాలయాలకు సంబంధించి హుండి ఆదాయాన్ని దేవాదాయశాఖ అధికారులు ,సభ్యులు సంయుక్తంగా లెక్కింపు చేపట్టారు . ఇందులో భాగంగానే తొలుత శ్రీ ఆంజనేయస్వామి హుండీ లెక్కింపులో 2.35 .590.00 అదేవిధంగా శ్రీ నరసింహ స్వామి దేవాలయము యొక్క హుండీ లెక్కింపు లో 1 .80.415.00 దేవస్థానములకు ఆదాయం చెకూరింది. మొత్తం మీద రెండు దేవాలయ లకు సంబంధించి మొత్తం 416005.00 రూపాయలు కానుకల రూపేణ హుండి ద్వారా ఆదాయం చేకూరిందని ఛైర్మెన్ నాగభూషన్ , ఇన్స్పెక్టర్ నరసింహ రాజు , ఈఓ నాగేంద్రప్రసాద్ రావు , తెలిపారు.

## చంద్రబాబుతో సామకోటి భేటీ..

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా కుప్పంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సాంకోట ఆదినారాయణ మరోసారి మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. పట్టుకొని రోజులుగా పుట్టపర్తి నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటిస్తున్న సమకోటి ఆదినారాయణ వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే టికెట్ లేదా హిందూపురం ఎంపీ టికెట్ కోసం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం కుప్పంలో చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం సామ కోటి ఆదినారాయణ మాట్లాడుతూ బీసీలు అత్యధికంగా ఉండే జిల్లాలో వచ్చే ఎన్నికల్లో బీసీలకు సమిచితస్థానం కల్పించాలని చంద్రబాబును ను కోరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడం ఖాయమని, చంద్రబాబు మరోసారి సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# జలకళ మోటార్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..




**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలం లోని మద్ది వారిగొంది శుక్రవారం ప్రభుత్వం పంపిణీ చేయి జలకళ మోటార్లను ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దారెడ్డి రైతులకు అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు మంచి చేయాలి అన్న ఉద్దేశం తో వైయస్సార్ జలకళ కార్యక్రమం తీసుకొ చ్చారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పొలం ఉండి విద్యుత్ లైను అలాగే బోరు బావి లభించుకోనే సోమత లేని పేద రైతు లకు జగనన్న ప్రభు త్వం బోరు బావిని ఉచితంగా తోపించ డమే కాకుండా 650 మీటర్ల పైప్ ను 10హే చ్ పి మోటారు, స్టార్టర్ లను అందు లకు అవసరమైన విద్యుత్ కనెక్షన్ ను కూడా ఉచితంగా అర్థం చేయడం జరుగు తున్నది. అందులో భాగంగా కదిరి నియోజ కవర్గానికి వచ్చినటువంటి 16 మోటర్ పంప్ లు, దాని సామాగ్రిని నేడు పంపిణీ చేసి జగనన్న ప్రభుత్వం రైతు ప్రభు త్వం అని మరోసారి నిరూపించుకున్నా రన్నారు. అప్పట్లో కులం చూడం, మతం చూడం, వర్గం చూడం, పార్టీలను చూడం అన్న నినాదంతో అర్హత ప్రామాణికంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా లబ్ధి చేకూర్చే విధంగా సంక్షేమ కార్య క్రమాలను రాష్ట్రంలో అమలు పరచడం జరుగుతున్నద న్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి గారు అన్నారు. ఒకనాడు చంద్రబాబు నాయుడు అధికా రంలో ఉన్నప్పుడు, జన్మభూమి కమిటీల ద్వారా ఏవిధంగా అరాచకాలు చేశారు. ప్రతి ఒక్కరికి తెలుస న్నారు. వాటన్నిటికీ వస్తే చెబుతూ నేడు యావత్ దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా జగనన్న ప్రజారంజక చేస్తు న్నారు. వారికి ప్రజలం దరి తరపున ధన్యవా దాలు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జగన్మోహన్, జడ్పి టిసిలు, వైస్ ఎంపీ పీలు, ఎంపీటీసీలు, సర్పంచులు , వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### ఓటమి భయంతోనే

## పవన్ కళ్యాణ్ జీవితంపై విమర్శలు

**-జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికు మార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడు తూ జనసేన టిడిపి కలిసి ఎన్నికలకు వెళు తుండడంతో ఓటమి భయంతోనే సీఎం జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం పై విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం వైసిపి జగన్మోహన్ రెడ్డి పై సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే తిరుగుబావుట ఎగరవేస్తున్న క్రమంలో ఏం చేయాలో పాలు పోక ప్రతిపక్షాలపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి లో సరుకు అయిపోయిందని ప్రజలు గ్రహించారు. మీ ప్రజా వ్యతిరేక విధానాలకు ఎప్పుడెప్పుడు బుద్ధి చెబుదామని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మీరు పవన్ కళ్యాణ్ పై ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. కౌంట్ డౌన్ మొదలైంది. పవన్ కళ్యాణ్ చెప్పినట్టు జనసేన టిడిపి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి తీరుతామని భవాని రవికుమార్ పునరుద్ఘాటించారు.

### మైనార్టీ శాఖ మంత్రిని కలిసిన జిల్లా ఫాస్టర్స్ వెల్ఫేర్

## అసోసియేషన్ కమిటీ బృందం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో శుక్రవారం జరిగిన సామాజిక బస్సు యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ భాషను అనంతపురం జిల్లా డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్. రెడ్డివారి నెహెమ్యా నాగరాజు, సెక్రెటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జెడ్. సునీల్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప ముఖ్యమంత్రి తో పాటు , షెడ్యూల్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ ను, ఎంపీ. తలారి రంగయ్య , అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలను కలిసి శాలువాతో, బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని పాస్టర్ లందరికీ గౌరవ వేతనం అందించేలా చూడాలని మైనార్టీ మంత్రిని కోరారు.



## కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తహసిల్దార్‌కు వినతి..

తనకల్లు, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా కళాకారువృత్తినే పోషణగా పెట్టుకుని కోలాటం హరి భజనలు పంచరత్నం డ్రామాలు వివిధ జానపద కళలను ప్రదర్శిస్తూ అణగారి పోతున్న కలలను భావితరా లకు అందిస్తూ ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండా జీవనం సాగిస్తున్నామని, మాకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తనకల్లు మండల తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు కార్డులు లేనందున ప్రభుత్వం ద్వారా కళాకా రులకు అందించే ప్రోత్సాహకాలు సంక్షేమ పథకాలు మంజూరు కాక నష్టపోతు న్నామన్నారు. మాకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం లో చొరవచూపి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల వెంకట రమణ, రామకృష్ణ, రామన్న, రామలక్ష్మ, గంగన్న, నరసమ్మ ,రవణమ్మ ,లక్ష్మీనరసమ్మ, శివమ్మ ,కదిరమ్మ ,శ్రీనివాసులు, రామలక్ష్మ, అంజనమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కడప జిల్లాలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి విజ్ఞా వైజ్ఞానిక ప్రదర్శనలో అనంతపురము జిల్లాకు చెందిన నాలుగు దక్షిణ భారత సైన్స్ ఫైర్‌కు ఎంపికయ్యాయని జిల్లా విద్యా శాఖాధికారి వి నాగరాజు, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ శుక్రవారం తెలిపారు. ఇందులో విద్యార్థి విభాగం నుండి రెండు ప్రాజెక్టులు,గ్రూపు విభాగం నుండి ఒక ప్రాజెక్టు, ఉపాధ్యాయ విభాగం నుండి ఒక ప్రాజెక్టు ఎంపికైనట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి లో పాల్గొన్న తొమ్మిది ప్రాజెక్టులలో నాలుగు సౌత్ ఇండియా కు ఎంపిక కావడం విశేషమన్నారు. అనంతపురము జిల్లా పుట్లూరు మండలం జెడ్పిహెచ్ పాఠశాల విద్యార్థిని అనుహ్యారెడ్డి, కసాపురం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి హేమాసాగర్‌లు వ్యక్తిగత విభాగంలోనూ, గ్రూపు విభాగంలో గుత్తి పోర్ట్ రోడ్డు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు బిన్నీ, మహేంద్రరెడ్డిలు, టీచర్ విభాగంలో కరుట్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల టీచర్ మహమ్మద్ రఫీ ప్రతిభ కనబరిచారని తెలిపారు.



# పాదయాత్రతో ప్రభుత్వం కళ్ళు తెరిపిద్దాం

**-వైసీపీలో భూకబ్జాలు, అక్రమ ఇసుక దోపిడీ,**
**చెట్లు నరకడం, ఇల్లు కూల్చడమే అభివృద్ధి**
**-వచ్చే ఎన్నికల్లో ధర్మవరం టిడిపి జెండా ఖచ్చితంగా ఎగరాలి**
**-విస్తృతస్థాయి సమావేశంలో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందనిధర్మవరం టిడిపి ఇంచార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. జనవరి మొదటి వారంలో ధర్మవరం పట్టణంలో జరుగునున్న పరిటాల శ్రీరామ్ పాదయాత్రను పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని 40 వార్డులలోగల ముఖ్య నాయకులతో పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణంలోగల తెదేపా కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశాన్ని శుక్ర వారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మనం చేపట్టే పాదయాత్రతో వైసిపి నాయకుల్లో వణుకు పుట్టాలని ధర్మవరం పట్టణంలో గల సమస్యలన్నింటినీ ప్రతి ఒక్కరూ గుర్తించాలని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా ధర్మవరం పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్దామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కార్యకర్తలకు తెలియజేశారు. మొట్ట మొదట పట్టణంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయాలని తర్వాత అభివృద్ధిపై వైసిపి నాయకులు మాట్లాడాలని పరిటాల శ్రీరామ్ ఎద్దేవా చేశారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మవరం నియోజకవర్గంలో భూకబ్జాలు, అక్రమ ఇసుక దోపిడీలు, చెట్లు నరకడం, ఇల్లు కూల్చడం, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై దాడులు చేయడం, కక్షపూరితంగా పోలీస్ కేసులు పెట్టడం తప్ప మీరు చేసిన అభివృద్ధి ఏంటని వైసిపి నాయకుల తీరుపై పరిటాల శ్రీరామ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఖచ్చితంగా ఎగిరి తీరాలని అందుకు ప్రతి కార్యకర్త పట్టుదలతో కృషి చేయాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కార్యకర్తలకు సూచించారు. పట్టణంలో పాదయాత్ర విజయవంతం ద్వారా అధికార పార్టీ నాయకుల కళ్ళు తెరిపిద్దామని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త పాదయాత్రను విజయవంతం చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పరిటాల శ్రీరామ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, మాజీ ఎంపీపీ మద్దిలేటి, ఫణి కుమార్, కొత్తపేట ఆది, భీమినేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, బొట్టు కిష్ట, కత్తులబాబ్జీ, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 300 రోజులు పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్





**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న క్యాంటీన్ నేటికి 300 రోజులు పూర్తి చేసుకోవడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అనంతరం సవితమ్మ మాట్లాడుతూ అన్నదానం సామాజిక ధర్మ అని, అన్ని దానాలలో అన్నదానం శ్రేష్టమైనది. జానెడు పొట్టకు గుప్పెడు మెతుకులు అన్నార్తుల ఆకలి తీర్చాలి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు సంకల్పంతో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో యువనేత నారా లోకేష్ మార్గదర్శకత్వంతో పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 5 రూపాయలకే రుచికరమైన భోజనం 300వ రోజులు పూర్తి చేసుకోవడంతో ఎంతో ఆనందంగా ఉందని సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి జగన్ మోహన్‌రెడ్డి

**-వైసీపీలో చివరకు మిగిలేది జగన్మోహన్ రెడ్డి ఒక్కడే**
**-బీసీలు బలహీనులు కాదు.. బలవంతులన్నదే టీడీపీ నినాదం**
**-టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణ కేంద్రంలోని కార్యాలయం నందు సవితమ్మ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీనేనని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీ లను ఇబ్బంది పెట్టారని స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ తగ్గించిందన్నారు. 16 వేల మంది బీసీలకు అవకాశాలు లేకుండా చేసింది వైసీపీ ఆదరణ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది, 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు, వాటికి కార్పొరేషన్ ఛైర్మన్లు నియమించారు కానీ వారికి నిధులు లేవు విధులు లేవు. జగన్ రెడ్డి 2019-20లో రూ.15,061 కోట్లు కేటాయించి అందులో రూ.10,478 కోట్లను అమ్మఒడి, ఆసరా, చేయూత, వాహన మిత్ర స్కీంలకు నిధులు మళ్లించి బిసిలకు దగా చేశాడు. అధికారంలోకి వచ్చింది మొదలు పార్టీలో అందరిని కీలుబొమ్మలుగా ఆడించి ఇప్పుడు ప్రభుత్వ వైఫలాలు ఎమ్మెల్యే మీద నెట్టించి తప్పించుకోవడం జగన్ మోహన్ రెడ్డి కే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట రమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఆదిశేషారెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఎస్ఎన్ గోవింద రెడ్డి, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ అడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, గుడిపల్లి మాజీ సర్పంచి రంగప్ప,త్రివేంద్ర నాయుడు ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, నాగభూషన, గుట్టూరు శ్రీనివాసులు,బాబు, శ్రీకాంత్, గొల్లపల్లి చంద్ర, ఎంఎన్ గోపి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ డైరీ
# క్యాలెండర్ ఆవిష్కరణ



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ రామగిరి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు మున్వర్ భాష, శ్రీనివాసులు రామగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ చేతుల మీదుగా ఏపీటీఎఫ్ డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ 76వ సంవత్సరంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం విద్యారంగం ప్రగతి కోసం సామాజిక మార్పు కోసం కృషి చేస్తుందని, మండలంలోని ఏపీటీఎఫ్ కార్యకర్తలు నాయకులు ఉపాధ్యాయులు విద్యాభివృద్ధి కోసం తోడ్పాటు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోణంకి అశోక్ కుమార్, మండల అధ్యక్షులు నర్సింహులు, బయన్న, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, ముత్యాలన్న, బాలరాజు సత్యనారాయణ చౌదరి , చెల్లా రామాంజనేయులు, మల్లికార్జున, రాఘవేంద్ర ,సుబ్బయ్య ,మోహన్ కుమార్, కేశవ్ నారాయణ, ముత్తులూరి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**-భారీగా హాజరైన భక్తాదులు**



**ధర్మవరం మేజర్ న్యూస్** పట్టణంలోని చెలిమి వద్ద శ్రీ సీతారా మాంజనేయ స్వామి దేవాలయ చెలిమి జీర్ణోద్ధరణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ సీతారామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయ స్వామి మరియు ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7:45 నిమిషాలకు కలశపూజ అనంతరం ప్రాణ ప్రతిష్ట, పంచామృతాభిషేకం, అలంకరణ అష్టోత్తర నామ పూజలు, దీక్ష హోమం, కళ్యాణోస హోమములు, శేష హోమములు, 9-30 నిమిషాలకు పూర్ణ వృద్ధి కలశ ఉద్వాసన దేవతా దృష్టి దర్పణ గోదర్శన జ్వాల, బలిహరణ కూష్మాండ చేదన పూజ, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు వైభవపేతంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న ప్రసాదం నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ పళ్లెం వేణుగోపాల్, శ్రీనివాసులు డిఎం సుందరేశన్, పామయ్య గారి లక్ష్మీ నాథ్, కోటం హేమంత్ కుమార్, ఊడుగుండ్ల వెంకట నరసింహులు, ఎల్లారి నాగభూషణం, మామిళ్ళ రంగనాయకులు, జీవి ప్రసాద్, కోనేటి వెంకటేష్, సేపూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'నవరత్నాలు నవమోసాలయ్యాయి'

**-పుస్తకాన్ని విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్నికల హామీల అమలులో సిఎం జగన్ వైఫల్యంపై "నవరత్నాలు+మేనిఫెస్టోం జగన్ రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85% ఫెయిల్- నవరత్నాలు నవమోసాలయ్యాయి" అను పుస్తకాన్ని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం అభ్యర్థి బికె. పార్థసారథి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలపై జాతీయ సదస్సు

**-ముఖ్య అతిథులుగా నార్మ్ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు హాజరు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ సంవత్సరంను ఇంటర్నేషనల్ చిరుధాన్యాల సంవత్స రంగా ప్రకటించిన సందర్భంగా చిరుధా న్యల పై "బెస్ట్" యూనివర్సిటీలో "బెస్ట్" జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు డా. రామ్ గోపాల్ తెలిపారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం మన జిల్లా లో వర్షాభావం తక్కువ ఉన్న రాయలసీమ ప్రాంతం కనుక చిరుధాన్యాలు ( కొర్రలు, సాములు, సజ్జలు, జొన్నలు) ఇలాంటి పంటలను పండించుటకు అనువైనది. కనుక ప్రతి సంవత్సరం చివరిలో ఇలాంటి కార్యక్రమం చేపట్టి రైతులకు, యూనివర్సిటీ విద్యార్థుల కు తగు సలహాలు, సూచనలు ఇస్తూ, చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ వాటి ఉపయోగాలు వివరిస్తామని బెస్ట్ యూనివర్సిటీ డైరెక్టర్ డా రామ్ గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నార్మ్ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సైంటిస్టు మ్యాంగ్రు డా చంద్ర మోహన్ రెడ్డి, ఇండస్ట్రీ ఆఫ్ మిలిటరీ శ్రీనివాస్ బాబు, న్యూట్రిషన్ స్పెషలిస్ట్ భార్గవి, మరియు ఎన్జీవో నుండి డైరెక్టర్లు సీతఓలు హాజరయ్యారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోకండి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వైవి సుబ్బారావు అధ్యక్షతన పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కందిసాగు చేసిన ప్రతి రైతు బయట దళారుల దగ్గర మోసపోకుండా ప్రభుత్వంవారు నిర్ధారించిన మద్దతు ధర రూ.7000లు 1 క్వింటాలకు రైతు వారి నుండి కొనుగోలు చేస్తామని డిఎం సివిల్ సప్లై అశ్వర్థ నారాయణ నాయక్ ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా డిఏపి వైవి సుబ్బారావు, డిఎస్ఏ వంశీకృష్ణరెడ్డి, ఏడిఏ స్వయంప్రభ, ఎంఏవ శంకర్ నాయక పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, కొత్త చేరువు, పుట్ట పర్తి, బుక్కపట్నం, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆర్‌బికె సిబ్బంది, సివిల్ సప్లై అధికారులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఏపీటీఎఫ్, డీటీఎఫ్ క్యాలెండర్లు ఆవిష్కరణ

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండల కేంద్రం లో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏపీటీఎఫ్, డీటీఎఫ్ ఉపాధ్యాయ యూనియన్ లకు సంబందించి 2024 నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్,



స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు చేతుల మీదుగా వేర్వేరుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ విద్యారంగం లో వస్తున్న మార్పులకు తగ్గట్టు గా ఉపాధ్యాయులు సామర్థ్యా లను మెరుగుపరచుకోవాలని సూచించారు . స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూనియన్లు ఎప్పుడు ముందు ఉంటయని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతు నిరంతరం సమస్యలపైన పోరాటాలు, ఉద్యమాలు చేస్తాయని ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యంజేరప్ప, మండల శాఖ అధ్యక్షులు సుధాకర్, ప్రధానకార్యదర్శి ఆంజినేయులు, జిల్లా కౌన్సిలర్ వెంకటేష్, శ్రీనివాసులు రెడ్డీ, రెడ్డప్ప, మహేష్, నారాయణప్ప, రంగనాథ్, రమేష్, తిమ్మప్ప, నాగభూషణరావు, మూర్తి, డీటీఎఫ్ నాయకులుజిల్లా ఉపాధ్యక్షులు మారుతీ, ప్రసాద్, నూర్ బాషా, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు హరీష్ స్కూల్ విద్యార్థులు

కదిరి , మేజర్ న్యూస్ : మండలంలోని ఎరుకులవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల విద్యా ర్థులు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ యం.యస్ కిరణ్ శుక్రవారం తెలిపారు. ఇటీవల బుక్కపట్నంలో ఉమ్మడి అనంతపురం జిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక జరిగిందన్నారు. తమ పాఠశాల తరపున రంగనాథ్, జశ్వంత్, చరణ్ నాయక్, చర ణేశ్వర్, శైలజలు ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 30,31వ తేదీల్లో ప్రకాశం జిల్లా వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరిం చారు.



శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఖాదర్ వలి, ప్రసన్న కుమార్ లను అభినందించారు. రాష్ట్రస్థా యి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు ప్రధానోపాధ్యాయులు బాదుల్లా, ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం సంతోషదాయకమని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్ :విజయవాడలో దాసరి నాగభూషణరావు భవనం లో ఏఐఎ స్ఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం లో సత్యసాయి జిల్లా నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వల్లం రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిం చడానికి కృషి చేస్తానన్నా రు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థు లను చైతన్యవంతం చేసి విద్యావంతులు, మేధావులతో ఉద్య మాన్ని చేపడతాన న్నారు.



జిల్లాలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్ భవనాలను నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న అమ్మ ఒడి పథకం బకాయి లను, విద్యా దీవెన వసతి దీవెన, హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీల ను వెంటనే విడుదల చేయాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి, సిపిఐ రాష్ట్ర సమితికి, సిపిఐ జిల్లా సమితికి ఉద్యమాభి వందనాలు తెలిపారు.

# పుట్టపర్తిలో జల దీక్ష చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

పుట్టపర్తి మేజర్ న్యూస్: సమగ్ర శిక్ష ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోరుతూ చిత్రావతి నదిలో జల దీక్ష చేపట్టారు. శుక్రవారం మధ్యాహ్నం పుట్టపర్తి పట్టణ సమీపంలోని చిత్రావతి నదిలో సమగ్ర శిక్ష ఉద్యోగులు జల దీక్ష చేశారు. సమస్యల పరిష్కారం కొరకు గత పది రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం పట్టణంలోని హారతి ఘాటు వద్ద చిత్రావతి నదిలో జల దీక్ష చేసి నిరసన వ్యక్తం చేశారు. సత్యసాయి జిల్లాలోని 32 మండలాలకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి చిత్రావతి నదిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



# పదవులకు ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు రాజీనామాలు

కదిరి, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి అధిష్టానం కది ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి రానున్న ఎన్నికల్లో టికెట్ ఇవ్వ దంలేదని సంకేతాలు పంపడంతో ఎమ్మెల్యే వర్గీయులు పార్టీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేస్తూ తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నట్లు కదిరి ఎంపీపీ అమర్నాథరెడ్డి తెలిపారు. శుక్రవారం కదిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఛాంబర్ లో ఎంపీపీ తో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా రాజీనా మాలు చేయడం జరిగిందని తెలిపారు. అది స్థానం పార్టీ అధిష్టానం నిర్ణయం మార్చుకోకపోతే పార్టీ కి కూడా రాజీనామా చేస్తామని హెచ్చరిం చారు.



నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి పరుచుట పరిచి నేడు కార్యకర్తలకు నాయ కులకు ఎమ్మెల్యే అం డగా నిలిచారని పేర్కొన్నారు. అలాంటి ఎమ్మెల్యే కాకుండా మరొకరికి టికెట్ ఇస్తామని చెప్పడం తమకెంతో బాధ కలుగుతుందన్నారు. పార్టీ అధిష్టానం మరో సారి ఆలోచించి ఎమ్మెల్యేకి టికెట్ ఇవ్వాలని లేనిపక్షంలో ముస్లిం మైనార్టీలకు ఇవ్వాలనుకుంటే పార్టీ కోసం కష్టపడిన వాళ్లకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న వైసిపి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం చొరవచూపాలి

**– మాజీ ఎమ్మెల్యే ఈరన్న**

**మడకశిర మేజర్ న్యూస్ :** తమ దీర్ఘ కాలిక న్యాయ పరమైన సమస్యల పరిష్కారం కోసం న్యాయపోరాటం చేస్తున్న దీక్ష కు వద్దకు చేరుకుని మాజీ ఎమ్మెల్యే ఈరన్న మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కొరుతూ పట్టణంలో నగర పంచాయితి కార్యాలయం బైటాయించి దీక్ష చేపట్టి శుక్రవారం కు నాలుగు రోజు కు చేరింది. కార్మికులు చేపట్టిన దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ జగన్ రెడ్డి పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. దీర్ఘ కాలంగా కార్మికులు సమస్యలనుపరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ సీఎం జగన్ పట్టించుకోవడం దారుణం అన్నారు. నెలకు 18,500 కనీస వేతనం, హెల్త్ కార్డు,మున్సిపల్ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగవిరమణ ప్రయోజనాలు, గ్రాట్యుటీ, పెన్షన్గా సగం జీతంతమ సమస్యలను వెంటనే భేషరతుగా పరిష్కరించాలని ఈరన్న పేర్కొన్నారు.



నిరసనకు దీక్షకు మాజీ ఎమ్మెల్యే ఈరన్నతో పాటు మాజీ ఎంపీపీలు అరుణ ఆదినారాయణ, అశ్వత్థామప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, రైతు సంఘం అధ్యక్షుడు రాజగోపాల్, కృష్టప్ప, రంగనాథ్, నాగరాజు,మూర్తి నాయక్, ఈశ్వర్ సాగర్, ఛత్రం శివ, మెలవాయి శివ, రామంజప్ప, నరసేగౌడ్, శ్రీనివాసులు, గంగాధర్, శంకర్లతో సిపిఎం నాయకులు రామాంజినేయులు, సిపిఐ నాయకురాలు పవిత్ర పాల్గొన్నారు.

# మాధవా.. మడకశిర ప్రజలు మరిచేలా చేసావు కదయ్యా!

**– నాడు మీసం మెలేశావ్ .. నేడు ముఖం చాటేశావ్**

**– మడకశిరకు పైసా కూడా విదల్చలే**

**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర ప్రాంతం ప్రజలు పార్లమెంట్ సభ్యులతో మమేకమై అభిమానాన్ని చూరగొనే తత్వం అలాంటిద ఈ ప్రాంత ప్రజలను గోరంట్ల మాధవ్ మరిచారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. హిందూపురం పార్లమెంటు పరిధిలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మడకశిర ప్రాంతం. ఈ ప్రాంతానికి హిందూపురం పార్లమెంట్ పరిధిలో ఎంపికైన ప్రతి పార్లమెంట్ సభ్యుడు కేంద్ర ప్రభుత్వం అందించే నిధుల్లో ప్రతి ఒక్కరు కూడా లక్షలాది రూపాయలు ఈ ప్రాంతాభివృద్ధికి వెచ్చించి తలమానికంగా నిలిచారు. ఎంపిక గా వుండి మడకశిర నియోజ క వర్గానికి ఒక్క పైసా కూడా విదల్చని ఏకైక పార్లమెంట్ సభ్యుడిగా గోరంట్ల మాధవి నిలిచారన్న ఆరోపణలు వుంటున్నాయి. దీనికి తోడు అతని గెలుపుకు శాసనసభ్యుని కంటే వెయ్యి ఓట్లు అధికంగా మెజార్టీ ఇచ్చిన మడకశిర ప్రాంత ప్రజలను పూర్తిగా మాధవ్ మరిచారని పలువురు బహిరంగంగానే విమర్శలు ఎక్కుపెడుతూ వస్తున్నారు. మంత్రులు మడకశిర ప్రాంతంలో పర్యటించినప్పుడు మాత్రమే చుట్టూ చూపుగా వచ్చివెళ్తుంటారు అన్న గుసగుసలు న్నాయి. తనకోసం పనిచేసిన కార్యకర్తలకు కానీ నేతలకు , కార్యకర్తలకు కానీ ఏ అంశంలో భరోసా ఇవ్వలేని వైనం పట్ల పలువురు తీవ్ర ఆవేదన చెందుతువస్తున్నారు .చివరికి తమ సామా జిక వర్గంలో ఒకరికి కూడా నామినేటడ్ (ఎంపీపీ ) పదవిని ఇప్పించలేని దుర్భర పరిస్థితి నెలకొని వుండడం తో ఆ సామాజిక వర్గం కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నా రు .పోలీస్ బాస్ గా ఉన్నప్పుడు మీసం మెలేసి టిడిపి నేతలపై విరుచుకు పడుతుంటే సరైనోడు మా పార్టీకి దొరికాడని వైకాపా నేతలు అప్ప ట్లో ఎంతో సంబరపడ్డారు. అం తటి ధైర్యం కలిగిన నేత ఈ ప్రాంతంలో కార్యకర్తలకు అండగా ఉంటాడని భావించి నప్పటికీ అసలు ఈ ప్రాంతంలో పర్యటించా లన్న స్థానిక శాసనసభ్యుని అనుమతి లేనిదే అడుగు పెట్టలేరన్న ఆరోపణల సైతం మూటకట్టుకు న్నారు .ఆనాడు మీసం మేలేసి మగాడు రా బుజ్జి అనిపించుకొని నేడు తోక ముడవం భావ్యమా అధ్యక్షా . ఇటువంటి విపత్కర పరిస్థితుల నేపథ్యంలో కార్యకర్తల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాల్సిన దుస్థితి నెల కొంది .దీనికి తోడు తన విజయానికి సహక రించిన కార్యకర్తలు నేతల కంటే కేలం పాత మిత్రులతో కలవడానికి మాత్రమే ఆయన ఉత్సాహం చూపడం కూడా పలు విమర్శలకు దారి తీస్తోంది.మడకశిర నియోజకవర్గ చరిత్రను ఒక్కసారి పరిశీలిస్తే ఇక్కడ పని చేసిన ఏ పార్టీ కి చెందిన ప్రతి పార్లమెంటు సభ్యుడైన తగు స్థాయిలో ఈ ప్రాంతంలో నిధులు వెచ్చించి ప్రజాభిమా నాన్ని చూరగొనడం విదితమే . శాసన సభ సభ్యుల కంటే పార్లమెంట్ సభ్యులే ఎక్కువగా నిధులు వెచ్చించిన చరిత్ర కూడా ఉంది . టిడిపి ప్రభుత్వం హయాంలో ఎంపీ గా పనిచేసిన పార్థసారథి నిధులు అత్యధికం గా మడకశిర ప్రాంతానికి అందించారు. అప్పట్లో గాంధీ బజార్ ప్రాంతంలో సిసి రోడ్ల నిర్మాణానికి కూడా ఆయనే నిదులు కేటాయించారు. ఇదే టిడిపిలో నిమ్మల కృష్ణప్ప సైతం విరివిగా నిధులు వెచ్చించి ఈ ప్రాంతం అభివృద్ధికి తోడ్పాటు అందించారు . కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కర్నల్ నిజాముద్దీన్ ఉన్నప్పుడు కూడా ఈ ప్రాంతంలో నిధులు వెచ్చించడమే కాకుండా రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడుగా ఉన్న దాసరి నారాయణరావు కూడా జూనియర్ కాలేజీలో భవనాల నిర్మాణానికి లక్షలాది రూపాయలు విడుదలచేశారు .అదేవిధంగా జై రామ్ రమేష్ , సినీ నటుడు చిరంజీవి సైతం ఈ ప్రాంతానికి నిధులు విడుదల చేసారు. రాజ్యసభ సభ్యుడు సుబ్బిరామి రెడ్డి సైతం ప్రభుత్వ డిగ్రి కళాశాల ఆవరణంలో వసతి గృహ నిర్మాణానికి లక్షలాది రూపాయలు నిదులు అందించి మడకశిర పై మక్కువ చాటుకున్నారు. రాజ్యసభ సభ్యులే, ఇక్కడ లక్షలాది రూపాయలు వెచ్చించి ఈ ప్రాంత అభివృద్ధి కి చేయత నందించి కార్యకర్తలకు బాసటగా నిలిచి ఆదర్శంగా నిలుస్తే, ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యుడైన గోరంట్ల మాధవ్ ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదంటే మెజార్టి ఓట్లు అందించిన ఈ ప్రాంతం పై మాదవకు మక్కువ ఎంత వుందో చెప్పకనే తెలుస్తోంది. ఇక కోడికొండ నుండి (కర్నాటక) సిరా వరకు జరుగుతున్న హైవే రోడ్డు నిర్మాణం కూడా నత్తనడకన నడుస్తుంటే దాన్ని కూడా సమీక్షించి ఈ ప్రాంత ప్రజలకు త్వరితగతిన హైవే రోడ్డును అందించలేకపోయారన్న అపవాదం మూట కట్టుకున్నారు. ప్రజా ప్రతినిధులు అంటే కార్యకర్తలకు అండగా ఉండి వారికష్టసు ఖాల్లోపాలుపంచుకుంటూ పార్టీ మనుగడకు దోహదపడేవారని నానుడి వుంది. ఇలాంటి పరిస్థితుల్లో శాసనసభ్యులు కూడా అంటి అంటనట్లు వ్యవహరిస్తూ ఉండడం మరోవైపు ఎంపీ కూడా దూరం గా ఉండడంతో ఇక్కడ వైకాపా పార్టీని బుజస్కందాలపై మోసిన కార్యకర్తలు , నేతలు ముందు నుయ్యి , వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. వీరిలో దాగి ఉన్న నిద్రాణమైన శక్తిని మేల్కొల్పడానికి ఆ పార్టీ అదిష్టానం తీసుకునే చర్యలు పైనే రాబోయే ఎన్నికల్లో విజయ భవితవ్యం ఆధారపడి ఉంటుందని రాజకీయ మేదావులు నొక్కి వక్కాణిస్తున్నారు.

# వైకాపాతో పేదలకు సంక్షేమ రక్ష : ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** గతంలో ఏ ప్రభుత్వం, ఏ రాష్ట్రంలోనూ చేపట్టని స్థాయిలో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలన్న రానున్న ఎన్నికలలో వైకాపాకు మద్దతుగా నిలవాలని ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కోరారు, శుక్రవారం మండల పరిధిలోని సిరగారిపల్లి, పెద్దన్నవారిపల్లి, పైపేడు, కొండగట్టుపల్లి, కోటిరెడ్డిపల్లి, చెంచు గారి పల్లి, దేవర గుడిపల్లి, పాముదుర్తి కొట్టాల తదితర గ్రామాలలో శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అరా కో రగా, అందే వని ప్రస్తుత వైకాపాలనలో అర్హత ప్రామాణికంగా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు ప్రతినెల పెద్ద ఎత్తున సామాజిక పింఛన్లు అందిస్తూ వారి జీవన ప్రమాణాల మెరుగుకు సాయం అందిస్తున్నామన్నారు, మహిళలు ఆర్థిక స్వావలం మన పొందడానికి మహిళా పొదుపు సంఘాలకు, మధ్య వయసు మహిళలు ఆర్థికంగా బలపడడానికి ఆర్థిక సాయం అందించడం జరిగిం దన్నారు. తద్వారా నిరుపేదలు సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి, ఆర్థిక పర్వతా





కల్పించడానికి వారి జీవనోపాధికి రక్షగా సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయి అన్నారు, జనవరి మాసము నుండి సామాజిక పింఛన్లు 3000 చొప్పున అందివ్వనున్నట్లు ఆయన తెలిపారు. వ్యాధుల భారీ నా పడినవారికి నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడానికి, గతంలో నమోదైన వ్యాధుల కన్నా ఎక్కువ వ్యాధులను నమోదు చేయించి సుమారు 25 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం ఆరోగ్య శ్రీ పథకం కింద అందివ్వనున్నట్లు ఆయన తెలిపారు. పేదలందరూ సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి వారికి ఆర్థిక భరోసా కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం చేతికి అందుతున్న సంక్షేమ పథకాలు భద్రంగా నిలవాలన్నా రానున్న ఎన్నికలలో వైకాపాకు అండగా నిలవాలని కోరారు. చెంచుగారిపల్లి లో దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించి ప్రభుత్వము నుండి అదనపు సాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొండగట్టు పల్లి లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, మినీ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందుకూరు నారాయ ణరెడ్డి, గ్రామ సచివాలయాల కార్యదర్శి రంజిత్ రెడ్డి, సర్పంచ్ పాపయ్య, కో ఆప్షన్ నెంబర్ చిన్న బాలమని. వ్యవసాయ శాఖ ఏడి సత్యనారాయణ, ఏవో లక్ష్మీన రసింహ, వ్యవసాయ శాఖ సిబ్బంది వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణమూర్తి ఆధ్వర్యంలో... బస్సుయాత్రకు కదిలిన జన సముద్రం

**– డ్రమ్స్, డప్పుల వాయిద్యాలతో యాత్రలో ప్రత్యేక ఆకర్షణ**

అనంతపురం , మేజర్ న్యూస్: అనంతనగరంలో అధికార వైసీపీ పార్టీ శుక్రవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యుల సమక్షంలో చేపట్టిన సాధికారిక బస్సు యాత్ర అధరహో అనేలా సాగింది. ఈ సాధికారిక బస్సు యాత్రలో వైసిపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, కార్పొరేటర్ అంకె కుమారమ్మ ఆధ్వర్యంలో కదిలిన జన సందోహం సముద్రాన్ని తలపించింది.. అనంతనగరంలోని 2, 6,7,9,10, 8,3,42 డివిజన్లకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా కృష్ణమూర్తి పిలుపుమేరకు భారీగా తరలి రావడం ఇక్కడి విశేషం.







## ఎన్నికల అంశాలపై
# జిల్లా అధికారులతో సమీక్ష

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** 2024 ఏడాదిలో తిరిగి ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై సత్య సాయి జిల్లా అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్యలు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఫార మ్‌లు , ఎస్ఎస్ఆర్– 2024 లో స్వీకరించిన ఫారమ్‌లు, అనోమలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈ రోల్‌పై రిపోర్ట్ లు, ఎపిక్ కార్డుల జనరేషన్ , పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారులు , సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారుల నియామకం, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు కదిరి వంశీకృష్ణారెడ్డి, ధర్మవరం రమేష్ రెడ్డి, పుట్టపర్తి భాగ్యరేఖ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



## పుట్లవాండ్లపల్లిలో
# ఎస్ఐ బలరామయ్య పల్లెనిద్ర

అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పుట్లవాండ్లపల్లి గ్రామంలో ఎస్సై బలరామయ్య, సిబ్బంది పల్లెనిద్ర చేపట్టారు. తొలుత గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎస్ఐ బలరామయ్య ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలను పెద్దగా చేసి ఘర్షణలకు పాల్పడకూడదని ఎస్ఐ సూచించారు. గ్రామాలలో అందరూ ఐక్యమత్యంగా జీవిస్తే ఆ గ్రామం అభివృద్ధివైపు నడుస్తుందన్నారు. అలాగే గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాల ని గ్రామస్తులకు సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో తల్లిదం డ్రులు చిన్నారులను బాగా చదివించి ఉన్నత చదువులు పొందే విధంగా కృషి చేయాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సిబ్బంది భాస్కర్, చంద్రహాస్, రత్నాకర్ పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

# తాడిపత్రి పోలీసులపై జేసీ కేసు

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :
తాడిపత్రి పోలీసులపై జేసీ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రైవేటు కేసును నమోదు చేశారు. గత రెండు రోజుల క్రితం తాడపత్రి



పట్టణంలోని సిబి రోడ్డులో ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేసే అంశానికి సంబంధించి లైట్ పోళ్ళకు ఉన్న వైయస్సార్సీపీ జెండాలు తొలగించమని కోరారు. దీంతో అధికార యంత్రాంగం పోలీసులు ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేసేందుకు నిరాకరించారు. లైట్లు జెండాలు రెండు కట్ట వద్దని ఆదేశాలు జారీ చేయడంతో తాడపత్రి పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఒక్కసారిగా జెసి ప్రభాకర్ రెడ్డి వర్గం అధికారులను నిలదీశారు. దీంతో ఆయా వర్గాల మధ్య పెద్ద ఎత్తున ద్విక్తత చోటు చేసుకున్న నేపథ్యంలో పోలీసులు జెసి ప్రభాకర్ రెడ్డిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్తత సద్దుమణిగిన అనంతరం శుక్రవారం ఉదయం జెసి ప్రభాకర్ రెడ్డి తాడపత్రి కోర్టు హాలులో ప్రైవేటు కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన తాడపత్రి డిఎస్పి గంగయ్య, ట్రైనీ డిఎస్పి హేమంత్ కుమార్, యాడికి సిఐ శంకర్ రెడ్డి, ఎస్ఐలు రామకృష్ణ, ధరణి బాబు, మహమ్మద్ గౌస్, శరత్ చంద్ర, గురు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు లపై కేసును వేశారు. తాడపత్రి ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా తాను చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే ఉద్దేశంతో వారిపై ప్రైవేటు కేసును వేయడం జరిగిందని తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. న్యాయం కోసం తాడపత్రి ప్రజల అభ్యున్నతి కోసం తాను ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని ఆయన స్పష్టం చేశారు.

# జగనన్న ఆదేశాలను పాటిస్తాం

**-పార్టీ టికెట్టు ఇచ్చిన అభ్యర్థి విజయానికి కృషి చేస్తాం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైకాపా అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తు పార్టీ ఎవరికి టికెట్టు కేటాయిస్తారో వారి విజయవానికి కృషి చేస్తామని వైకాపా నాయకుడు మాజీ సింగల్ విండో అధ్యక్షులు గంపల వెంకటరమణారెడ్డి అన్నారు. నిన్నటి రోజున పెనుకొండ నియోజకవర్గ వైకాపా అభ్యర్థిగా శిశుసంక్షేమ శాఖ మంత్రి అయిన ఉషశ్రీ చరణ్‌ను అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. దీంతో భగ్గుమన్న పలువురు వైకాపా నాయకులు శంకర్‌నారాయణకు మద్దతుగా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆమె అవినీతిపైన, అక్రమాలపైన ధ్వజమెత్తుతూ ఆమెకు టికెట్టు కేటాయింపులో పునరాలోచించకపోతే పార్టీ పదవులకు రాజీనామాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. దీనిపై గంపల వెంకటరమణారెడ్డి స్పందిస్తు ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వారితో మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ ఆయన సోదరులు చేసిన అవినీతి అరాచకాలు గుర్తించి పార్టీ ఆయనకు టికెట్టు కేటాయించలేదన్నారు. ఆది నుండి సొంత పార్టీ కార్యాకర్తలపైనే అనేక కేసులు నమోదు చేయించి వేధించడం జరిగిందని ఇంటలిజెన్స్ రిపోర్టు ద్వారా ప్రభుత్వం వారి అరాచకాలను గుర్తించి, అధినేత అయిన జగన్‌మోహన్‌రెడ్డి టికెట్టు కేటాయించకపోవడంపై హర్శం వ్యక్తం చేస్తున్నామని, అయితే దీనిపై కొంత మంది నాయకులు తమ పదవులకు రాజీనామా చేస్తామని చెప్పడం సిగ్గుచేటని, వారు వెంటనే రాజీనామాలు చేస్తే స్వాగతిస్తామన్నారు. జగన్ బొమ్మను పెట్టుకొని గెలిచిన వారు జగన్ నిర్ణయాన్నే దిక్కరించడం సిగ్గుచేటని అధిష్టానాన్ని ఎదిరిస్తే చూస్తు ఊరుకోదని వారు హెచ్చరించారు. పార్టీ ఆదేశించిన అభ్యర్థికే తన సంపూర్ణ మద్దతు ప్రకటించి వారి విజయానికి తోడ్పడుతానని, దానిలో భాగంగానే మంత్రి ఉషశ్రీచరణ్‌కు విజయానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పగిడి జయచంద్రారెడ్డి, సుధాకర్, హేము, యోగంద్రరెడ్డి, గోవిందరెడ్డి, బాలయ్యతో పాటు ఆయన అనుచరులు పాల్గోన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :**మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యం లో చుట్టుపక్కల గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనీ ర్యాలీ, ఎమ్మార్వో కార్యాలయ%శీ% దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నియోజకవర్గం కార్యదర్శి మధు రైతు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కుళ్ళయప్ప, సిపిఐ మండల కార్యదర్శివెంకటేష్ తదితులున్నారు పాల్గోన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి పేద ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వారికి ప్రతి పేద కుటుంబానికి మూడు సెంట్లు కల్పించి వ్యవసాయానికి ఉపయోగపడే పనిముట్లు, అదేవిధంగా ఎనుములు, ఎద్దుల బండ్లు పెట్టుకునే దానికి మూడు సెంటర్లో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబానికి ఒకటిన్నర సెంట్ చొప్పున ఇస్తామని చెబుతోంది కానీ ఈ బత్తలపల్లి మండలంలో చాలామంది పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేని పరిస్థితి ఇప్పటికైనా ఈ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి మూడు సెంట్లు ఇచ్చి ప్రభుత్వం నుంచి ఇసుక ,సిమెంట్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక బడ్జెట్ ద్వారా పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం

**- మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రత్యేక బడ్జెట్ ద్వారా పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన ప్రత్యేక బడ్జెట్ సమావేశంతో పాటు కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అధ్యక్షుల ద్వారా 2024-25 సంవత్సరపు బడ్జెట్ పత్రాలను సమర్పించారు. అనంతరం అకౌంటెంట్ శ్రీనివాసులు బడ్జెట్ యొక్క వివరాలను చదువుతూ కౌన్సిలర్లకు వివరించారు. తదుపరి బడ్జెట్ విషయంలోని 32 పేజీల అంశాలలో వచ్చిన అనుమానాలను మున్సిపల్ కమిషనర్ నివృత్తి చేశారు. తదుపరి అజెండాలోని 24 అంశాల చదివి వినిపించి, కౌన్సిలర్ల ద్వారా ఆమోదం పొందారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ 2024- 25 సంవత్సరానికి బడ్జెట్ రూ. 76,82,34,259 కాగా, మిగులు నిల్వ రూ. 1,34,38,263 కలదని తెలిపారు. 19/7/2004 జీవో ప్రకారం మురికివాడల అభివృద్ధికి రూ. 2,85,96,578, షెడ్యూల్ కులాలకు రూ. 1,07,23,717, షెడ్యూల్ తెగలకు రూ. 53,61,858, మాతా శిశు సంరక్షణ కేంద్రాలకు రూ. 35,74,572, వికలాంగులకు రూ. 21,44,743 ను కేటాయించడం జరిగిందన్నారు. 2024- 25 ప్రారంభ నిలువ రూ. 25,47,28,959 కాగా వసూళ్లు రూ. 79,21,08,522, ఖర్చులు రూ. 76,82,34,259, ముగింపు నిల్వ రూ. 27,86,03,222 కలదని తెలిపారు. గత ఏడాదితో పోల్చితే బడ్జెట్ కేటాయింపులు పెరగడం జరిగిందన్నారు. మిగులు బడ్జెట్ కింద అంచనాల కూడా వేయడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అందరూ మరింత సహాయ సహకారాలను అందించాలని, ఇప్పటికే ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ద్వారా ప్రభుత్వము ఇచ్చిన మున్సిపాలిటీ నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తదుపరి కౌన్సిలర్లు పురుషోత్తం రెడ్డి, జెసిబి రమణ, మేడాపురం వెంకటేష్, చంద మూరి నారాయణరెడ్డి,మాసపల్లి సాయికుమార్, కో ఆప్షన్ నెంబర్ భూశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ నిరాశ్రయుల కేంద్రాలలో తక్కువ మంది ఉన్నారని, గతంలో బడ్జెట్ ద్వారా అది ఎంతవరకు ఖర్చయిందని వారు ప్రశ్నించారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ నిరాశయుల కేంద్రాలకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. తద్వారా అవకతవకలకు తావుండదని,ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత జనాభాను దృష్టిలో ఉంచుకొని స్మశాన వాటికను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పట్టణములో రోడ్ల గుంతలు కావడంతో వాహనాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని వాటిపై పరిష్కరించే దిశలో వెనువెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం వార్డు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకొని రాగా, స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఆయా అధికారులకు సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి కౌన్సిలర్లు తప్పనిసరిగా తీసుకొని వెళ్లి, అవగాహన కల్పించి, లబ్ధిదారులుగా చేర్చే బాధ్యత ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శంషాద్ బేగం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు చందా మూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, కో ఆప్షన్ నెంబర్ షేక్ షమీం, కరీం, మునిసిపల్ ఇంజనీర్ ఈ ఈ సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్, కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సమ్మెకు మద్దతు తెలిపిన తెదేపా నాయకురాలు



**చెన్నెకొత్తపల్లి,మేజర్ న్యూస్** మండల కేంద్రంలో శుక్రవారం తెదేపా మహిళ నాయకులు అంగన్వాడి కార్యకర్తలకు, హెల్పర్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు వారి జీతం పెంచి అంగన్వాడి సెంటర్లను అభివృద్ధి దిశగా నడిపించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వాటిని నిర్వీర్యం చేస్తుంది నాణ్యత లేని సరుకులు ఇస్తున్నారు .అంగన్వాడి కార్యకర్తలకు, ఆయాలకు పనిభారం పెంచారే తప్ప వారికి పెంచాల్సిన గౌరవ వేతనం పెంచని పరిస్థితి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉంది .మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సొంత జిల్లాలో ఉన్న శిశు సెంటర్లపై ఆమె నిర్లక్ష్యం వైఖరి ఖండిస్తున్నామని రామసుబ్బము తెలిపారు. వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుంది ఆమె తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు మహిళ ప్రధాన కార్యదర్శి రామ సుబ్బమ్మ,సావిత్రి ,వరలక్ష్మి ,విజయ ,లక్ష్మీ నరసమ్మ, భారతి, సునందమ్మ లు పాల్గొన్నారు.

# గర్భిణులకు పండ్లు పంపిణీ

**- మానవతా సంస్థ అధ్యక్షుడు తల్లం నారాయణమూర్తి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని లక్ష్మీ చెన్నకేశవపురంలో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు శుక్రవారం మానవతా సంస్థ వారు పండ్లు పంపిణీ, గర్భిణీ స్త్రీలకు జాకెట్ పీసులు కూడా పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు తల్లం నారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు సకాలంలో మందులు తీసుకోవాలని, ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేసుకోవాలని మనస్సును ప్రశాంతంగా ఉంచుకున్నప్పుడే డెలివరీ సులభతరం అవుతుందని తెలిపారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను మానవతా సంస్థ చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, ఉపాధ్యక్షులు జింక చిన్నప్ప, సహాయ కార్యదర్శి మంజునాథ్, జగ్గా వేణుగోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వం రోడ్డుకు వదిలేసింది

**-ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత తెదేపా ప్రభుత్వం హయాంలో రెండు దపాలు వేతనం పెంచితే, వైకాపా ప్రభుత్వ తన నాలుగున్నర ఏళ్ల పాలనలో కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచిందని, ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా అంగన్వాడీలను రోడ్డున వదిలేసిందని, ఇలాంటి ప్రభుత్వానికి రాజకీయ సమాధి కట్టాల్సిన అవసరం ఉందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా ఉరవకొండ రిజిస్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 18వ రోజుకు చేరింది. వీరు చేపట్టిన సమ్మెకు ఎమ్మెల్యే కేశవ్ సంఘీభావం తెలిపి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కేశవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటే రూ వెయ్యి అదనంగా వేతనం పెంచుతామంటూ ఎన్నికలకు ముందు జగన్ ఆర్భాటపు హామీ ప్రకటించినట్లు తెలిపారు. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం రూ వెయ్యి మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో రూ. 4వేలు ఉన్న వేతనాన్ని రెండు దపాలుగా రూ. 10,500లు పెంచిందని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల ప్రయోజనాలకు అవసరమైన చోరువ, చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు విజయ భాస్కర్, దేవినేని పురుషోత్తం, రేగాటి నాగరాజు, జంగడి గోవిందు, ప్యారం కేశవానంద, పాతపేట గోవిందు, సుంకన్న, వైసీపీ రాజేష్, పెద్ద ముష్టూరు రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్, మాజీ ఎంపీటీసీ నాగన్న, కండక్టర్ తిమ్మప్ప, మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు, శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, రహంతుల్లా, తాజుద్దీన్, సిఐటియు యూనియన్ ప్రతినిధులు శ్వేత నాగు, జ్యోతి, తులసి బాయ్, చాముండేశ్వరి, సరస్వతి, ఝాన్సీ, రంగమ్మ సిపిఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, జ్ఞానమూర్తి పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి మోడల్ పేపర్ బుక్స్ పంపిణీ చేసిన యుటిఎఫ్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని మోటు మర్ల గ్రామములో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయము నందు 2024 మార్చిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీలకు శుక్రవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ బుక్లను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రమావత్ రామకృష్ణ నాయక్, యోగా అసోసియేషన్ అధ్యక్షులు గొర్ల నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ మోడల్ పేపర్స్ విద్యార్థినీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మంచి మార్కులతో పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమం స్వర్గీయ చెన్న భారతి జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు త్యాగరాజు, భారతి సహకరించడం నిజంగా అభినందనీయమని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ. చంద్రకళ, ఉపాధ్యాయినీలు, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడితే నోటీసులు ఇవ్వడం అన్యాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :హక్కుల కోసం పోరాడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం అన్యాయమని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగవత్ రవీంద్ర నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పోరాడటం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అయితే నోటీసులు అందజేసి ఇబ్బందులు గురి చేయడం సమంజసం కాదన్నారు.రాష్ట్ర సమగ్ర శిక్షణ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలో కేజీబీవీలో పనిచేస్తున్న సి ఆర్ టి లు, పిజిటిలు సమ్మెలో పాల్గొన్న 61 మందికి సమ్మె నోటీసులు ఇచ్చారని, ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎర్ర చీరలతో అంగన్వాడి సిబ్బంది నిరసనలు..



పుట్టపర్తి మేజర్ న్యూస్: డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్య కర్తలు నిర్వహిస్తున్న నిరసనలలో భాగంగా శుక్రవారం ఎరుపు రంగు చీరలతో నిరసన వ్యక్తం చేశారు. 18వ రోజు పుట్టపర్తి ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు తలకు ఎర్ర రిబ్బన్ కట్టుకొని,ఎర్ర చీరలు ధరించి వినూత్నంగా నిరసనలు తెలిపారు. శుక్రవారం అమ్మవారికి ముఖ్యమైన రోజు కావడంతో అందరూ ఎర్ర చీరలు ధరించి వేడుకుంటే విజయవాడలోని కనకదుర్గమ్మ అమ్మవారు ముఖ్యమంత్రికి మంచి మనసు ప్రసాదించి అంగన్వాడీ కార్యకర్తల పైన కనికరం చూపే విధంగా ప్రసాదించాలని వారు వేడుకున్నారు.నిరసన దీక్షలో అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గౌరవ వేతనం మాకొద్దు కనీస వేతనం కావాలని, జీతాలన్నా పెంచండి- జైలు కన్నా పంపండి అనే నినాదాలతో కార్యాలయం హెూరెత్తింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బ్యాల్ల అంజి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు దీక్ష 18 రోజులకు చేరుకున్న ప్రభుత్వం స్పందించ లేదంటే మహిళా కార్మికులు, ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని తెలిపారు. జీతాలు పెంచేంతవరకు సమ్మె కొనసాగిస్తామని ఎలాంటి పరిస్థితుల్లోనూ సమ్మె విరమించుకోమని తెలిపారు. రోజురోజుకు అంగన్వాడీ కార్యకర్తలకు ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నుండి మద్దతు పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల ప్రాజెక్ట్ అధ్యక్షులు, కోశాధికారి, సుజాత, నాగమణి, సెక్టార్ నాయకులు యశోదమ్మ, మంజుల షర్మిల తోపాటు మూడు మండలాల అంగన్వాడి మినీ అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ..

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ సర్కిల్లో శుక్ర వారం ఎస్కేయు పాలక మండలి సభ్యులు కొమ్ము భాస్కర ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. కొమ్ము భాస్కర్, స్థానిక సర్పంచ్ ముద్దలపల్లి గోవిం ద్, ఎంపీపీ తుమ్మల, పర్వీన్ భాను, జడ్పి టిసి కుర్లి దామోదర్ రెడ్డి, అమడగూరు జెడ్పిటిసిలు శ్రీనివాసులు రెడ్డి, న్యాయ వాది సివి కృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడుతూ భారత దేశానికి దశ దిశ చూపిన మహనీ యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, నేడు దేశంలో అన్ని వర్గాలకు ప్రజలకు రాజ్యాంగ హక్కులు పొందుతు న్నారంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రమణ, రామకృష్ణ వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోల్ల నరసింహులు మాట్లా డుతూ నేడు సమా జంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు హక్కులు పొందుతున్నారంటే రాజ్యాంగమే కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో తిప్పేపల్లి సర్పంచ్ రామచంద్రారెడ్డి, బాలు నాయక్, లక్ష్మిరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకు లు నాగభూషణ, లక్ష్మన్న, ప్రశాంత్, రమణప్ప రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరాహార దీక్ష..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్లో అంగన్వాడి వర్క ర్స్ సిఐటియు నాయ కులు, అంగనవాడి సమస్యలు పరిష్కారం చేయాలని దీక్ష చేశారు. ఈ సందర్భంగా సిఐ టియు నాయకులు అంగన్వాడి వర్కర్స్ మాట్లాడుతూ అంగన్వాడి సమ్మెలో భాగంగా గత 18వ రోజులుగా వివిధ రూపా లలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి 18వ రోజు దీక్షలు .ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద నిర్వహించడం జరిగింది. కానీ 18 రోజులు గడిచినా కూడా ఈ ప్రభుత్వానికి చీమకు ట్టినట్లు కూడా లేదన్నారు. మా పోరాటం ఆగదని తెలియజేశారు. అనంతరం సిఐటియు మాట్లాడుతూ ఇప్పటికైనా అంగన్వాడి కోర్కెలను డిమాండ్లను తీర్చాలని సమస్యలను పరిష్కారం చేయకపోతే పోరాటం ఉద్రిక్తం చేస్తామని సిఐటియు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీరాము లు, అంగన్వాడి కార్మికుల రంగమ్మ, మణిమాల, ఆశీర్వాదమ్మ, కిష్టమ్మ, కమలమ్మ, వరలక్ష్మి, అరుణమ్మ, అనసూయ, సుకన్య, అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాలు అరికడదాం ఆడబిడ్డలని పరిరక్షించుకుందాం



**మడకశిర మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలను అరికట్టి ఆడబిడ్డలనుపరిరక్షించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై వుందని పలువురు వక్తలు సూచించారు. మండలం ఆమిదాలగొంది గ్రామ ములో శుప్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలో "పది తరువాత పెళ్లి కాదు పదకొండు" అనే కార్యక్రమం ఆర్డిటి టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు .కార్యక్రమంలో తొలుత చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్నిఎలాఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మంచి మరియు చెడు స్పర్శల ) అనే విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ డి టి మడకశిర రీజినల్ డైరెక్టర్ శ్రీ మల్లికార్జున మాట్లాడుతూ సమాజంలో బాలలపట్లవివక్షతతీవ్రరూపం దాల్చిందని ఈ నేపత్యంలోనే బాల్య వివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయన్నారు. బాలలను మరియువారికున్న హక్కులను ( జీవించే , రక్షణ పొందే , అభివృద్ధి చెందే , భాగస్వామ్యపు హక్కులను ) కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఎంతైనాఉందనిపేర్కొన్నారు. ఇందులో బాగంగా ఆర్ డి టి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో అవగాహ న సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కావున అమ్మాయిలు తల్లిదండ్రుల నమ్మకాలపై విలువిస్తూ చదువు మీద దృష్టిపెట్టిబాగాచదువుకోవాల్సిన అవసరం మీ పై వుందని తెలపారు. అంతే కాకుండా చిన్న వయసులో వివాహాలు చేయడంమూలానా అమ్మాయిలు మానశికంగా , శారీరకంగా ఒత్తిడికి గురి కావడం , ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోయె పరిస్థితి వుంటుందని చెప్పారు. అంతేకాకుండా ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు . అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహా%శీ% చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన , హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు అన్నారు. ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా , రెండు విదింప బడుతాయి తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్న , ప్రయత్నాలు చేస్తున్న వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 , 112 లకు సమాచారం అందివ్వాలని పిలుపిచ్చారు. మరి ముఖ్యంగా ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లీలావతి, శకరమ్మ, ఇంచార్జి ప్రదానోపాధ్యాయులు రమేష్ ,ఉపాధ్యాయులు మూల్యప్ప, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీని రద్దు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**



జిల్లాలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్సీ, యస్ టి విజిలెన్స్, మానిటరింగ్ కమిటిని రద్దు చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావుకు జిల్లా ఎస్సీ ,ఎస్టీ సంఘాల నాయకులు శుక్రవారం అదజేశారు. నాయకులు మాట్లాడు తూ కేసులు ఉన్న వారికి ఇవ్వడం గతంలో రెండు సార్లు పని చేసినవారికి ఇవ్వడం ఉద్యోగం చేసి విరమణ పొందినవారికి కమిటీలో సభ్యులుగా ఇవ్వడం సరైంది కాదన్నారు. జాతికోసం సేవ చేయని వారికి, సమాజసేవ చేయని వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ స్పందించి విచారణ జరిపి తగు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి యస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిన్నిపెద్దన్న ,యం ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షులు అక్కులప్ప, బి ఎ యస్ యస్ అధ్యక్షులు నాగభూషణం, యస్ సీ యస్ టి ప్రజా సమాఖ్య అధ్యక్షులు మద్దెలచెరువు మల్లి ,చెన్నంపల్లి ఓబులేసు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మెచ్చిరి జయప్రకాష్ ,మంత్రి సుదర్శన్ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు డా గడ్డం ముత్యాలప్ప, యం ఆర్ పి యస్ జిల్లా నాయకులు బందారు హనుమంతు, తుముచెర్ల సాకే నరసింహులు, రాళ్లపల్లి చంద్ర, టి సి మురళి, సత్యమయ్య సంజీవులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ జీవో చెత్తకుండీకే పరిమితం..

**- తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకుల వినూత్న నిరసన**

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ను చెత్తకుండీకే పరిమితం చేశారని ఆరోపిస్తూతెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో జాబ్ క్యాలెండర్ పత్రాలను చెత్తబుట్టిలో వేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం ప్రతి ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట చెప్పి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల పాలలో ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగుల కోసం ఒక జీవోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చేతగాని దద్దమ్మ దుర్మార్గమైన ప్రభుత్వం వల్ల నిరుద్యోగులకు నిరాశ కలిగిందన్నారు ఈ చెత్త జీవోను చెత్త కుండీకే పరిమితం చేయడం జరిగింది అదేవిధంగా ఈ రాష్ట్రంలో 2.35 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి ఈ సైకో రెడ్డి వారి కుటుంబం ఆదాయం పెంచుతున్నాడు ఐదవ సంవత్సరమన్న జాబ్ క్యాలెండర్ను విడుదల చేయకపోతే రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు నీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుతాం ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టీఎన్ఎస్ఎఫ్ లక్ష్మీ నరసింహ, ఆత్మకూర్ మండల కన్వీనర్ గంతే శ్రీనివాసులు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వడ్డే నాగేంద్ర ,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు బాల, వీరానంద, రాప్తాడు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు సాకే చిరంజీవి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుబ నరేష్, సాదిక్, రామంజి ,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పరమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఓతురు పరమేష్ ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నికయ్యారు. ఈనెల 27, 28,29 తేదీలలో కాకినాడలో జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలలో అనంతపురం జిల్లా నుంచి ప్రతినిధి బృందంలో పాల్గొన్న పరమేష్ ను ఎన్నుకున్నారు. శనివారం ఓతురు పరమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారం గం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ప్రభుత్వ విద్యా పరిరక్షణ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరింత బలమైన ఉద్యమాలు చేపడ తామని తెలిపారు. తనను ఎన్నుకున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని అంగన్వాడీల వినూత్న నిరసన



తనకల్లు, మేజర్ న్యూస్ : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా 18వ రోజు అంగన్వాడి యూనియన్, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు సహాయకురాలు కలిసి కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేసి మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు ఎఫ్. ఆర్. ఎస్. ఎఫ్. రద్దుచేసి పని భారం తగ్గించాలన్నారు. హెల్పర్స్ ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 2017 నుండి టీఏ బిల్లులు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు ఆగవని మున్ముందు మరింత ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు వివి రమణ, శివన్న వేమనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘం భాగ్యమ్మ, నాగలక్ష్మి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్మీడియెట్ పరీక్ష ఫీజులు చెల్లించండి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే ఏడాది మార్చి 18 నుండి 27 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాధికారి వి.నాగరాజు, పరీక్షల విభాగం కమిషనర్ గోవిందు నాయక్ శుక్రవారం తెలిపారు. పరీక్షలు ప్రతి రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5.30 నిముషాల వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ మార్చి 30 నుండి ఏప్రిల్ 3 వరకు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటల జరుగుతాయన్నారు. జనవరి 5 నుండి 19 వరకు అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చునని,ఒక సబ్జెక్టుకు రూ. 25లతో జనవరి 20 నుండి 27 వరకు, ఒక సబ్జెక్టుకు రూ.50లు అపరాధ రుసుంతో జనవరి 28 నుండి ఫిబ్రవరి 3 వరకు, తత్కాల్లో టెన్త్కు రూ.500, ఇంటర్కు రూ. 1000 ఫిబ్రవరి 4 నుండి 9 వరకు చెల్లించవచ్చునన్నారు. టెన్త్లో ఒక సబ్జెక్టుకు రూ.100, ఇంటర్మీడియెట్ ఒక సబ్జెక్టుకు రూ. 145లు ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ ఒక సబ్జెక్టుకు రూ. 100లు చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గతంలో పెయిలైన విద్యార్థులకు, ఇంటర్మీడియెట్ ఒక సబ్జెక్టుకు రూ. 250, ఇంటీర్మీడియెట్ ప్రాక్టికల్స్ ఒక సబ్జెక్టుకు రూ.100, ఇంప్రుమెంట్ పదవ తరగతి ఒక సబ్జెక్టుకు రూ. 200లు, ఇంటర్మీడియెట్ ఒక సబ్జెక్టుకు రూ. 300, ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ సబ్జెక్టుకు రూ.100, తత్కాల్ ఇంటర్మీడియెట్కు రూ. 1000, తత్కాల్ పదవ తరగతికి రూ.500లు చెల్లించాలన్నారు. పరీక్షలకు హాజరయే టెన్త్, ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఏపీ ఆన్లైన్, మీ సేవా ద్వారా నగదు చెల్లింపులు చేయాలని, ఏవైనా సందేహాలుంటే స్టడీ సెంటర్స్ కో ఆర్డినేటర్స్, ఓపెన్ స్కూల్స్ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని వారు తెలిపారు.

## పెసర, కంది పంటకోత ప్రయోగాలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మండల పరిధిలోని గాండ్లవారిపల్లి, మల్లేపల్లి గ్రామాలలో శుక్రవారం సాగుచేసిన కంది, పెసర, పంట కోత ప్రయోగాలు నిర్వహిం చినట్లు వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనరసింహ తెలిపారు. వీరారెడ్డికి చెందిన పొలంలో సాగుచేసిన పెసర, నాగన్న అనే రైతు పొలంలో సాగుచేసిన కంది పంట పొలంలో పంట కోత ప్రయోగాలు నిర్వహించామని, నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి సత్యనారాయణ, ఏ ఎస్ ఓ చంద్రశేఖర్, ఏఈఓ షరీఫ్, ఎంపీఈవోలు ఆశా, అనిల్ కుమార్ సంబంధిత రైతులు పాల్గొన్నారు.

### రాజకీయంగా ఎదుర్కోలేకనే సత్తా లేకనే

## పవన్ కళ్యాణ్పై వ్యక్తిగత విమర్శలు

### – జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పవన్ కళ్యాణ్ కు ప్రజల్లో ఉన్న ఆధార అభిమానాలు, రాజకీయంగా ఎదుర్కోలేకనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నారని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి



చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలు పిరికితనానికి ప్రతీక గా నిలుస్తుందన్నారు. జనసేన టిడిపి పొత్తు కన్ఫామ్ కావడంతో వైసిపి నేతల్లో ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే వైసీపీలో ఎమ్మెల్యేల తిరుగుబాటు మొదలైందని, దీన్ని కవర్ చేసేందుకు పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ జీవితం తెలుగు రాష్ట్ర ప్రజలకు తెరిచిన పుస్తకమని, మీరు ఎన్ని కుట్రలు కుయుక్తులు చేసిన ఈసారి ఇంటికి పోక తప్పదని పత్తి చంద్రశేఖర్ అన్నారు.

## చెత్త తరలింపుపై అధికారులు, కార్మికుల మధ్య తోపులాట..





### – చెత్త తరలింపుకు సిద్ధమైన అధికారులు

### – తీవ్రంగా ప్రతిఘటించిన కార్మికులు..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ ప్రధాన వీధులలో నెలకొన్న చెత్తను తొలగించడానికి మున్సిపల్ అధికారులు– ప్రజాప్రతినిధులు సిద్ధం కాగా, ఈ చర్యను మున్సిపల్ కార్మికులు తీవ్రంగా ప్రతిఘటించారు. డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు గత నాలుగు రోజుల నుంచి విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారి తో పాటు పలు వీధులలో చెత్త దిబ్బలు పెద్ద ఎత్తున పేరుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వాటి నుంచి వస్తున్న దుర్వాసన భరించలేక పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మికులు సమ్మెలో ఉండడంతో పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, కమిషనర్ తోపాటు కార్యాలయ సిబ్బంది వెంగళమ్మ చెరువు గ్రామం నుంచి దినసరి కూలీలను తెచ్చి చెత్తను ట్రాక్టర్ కు నింపుతుండగా మున్సిపల్ కార్మికులు చెత్త తొలగింపును అడ్డుకున్నారు. శుక్రవారం ఉదయం పుట్టపర్తి పట్టణంలోని గణేష్ గేట్ సమీపంలో మున్సిపల్ అధికారులు– ప్రజాప్రతినిధులు చెత్తను తొలగిస్తున్నారు అన్న సమాచారం తెలుసుకున్న కార్మికులు పెద్ద సంఖ్యలో వచ్చి చెత్త తొలగింపు కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు చెత్త తొలగించడానికి ఒప్పుకోమని పేర్కొంటూ చెత్త తొలగింపును అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కార్యవర్గంతో పాటు అధికారులు– కార్మికుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తాము సమస్యల పరిష్కారం కొరకు సమ్మెలో ఉంటే మీరు ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తెచ్చి చెత్తను ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తూ చెత్త తొలగింపును అడ్డుకున్నారు. ఈ సందర్భంలో పుట్టపర్తి పట్టణ సీఐ కొండారెడ్డి సిబ్బందితో వచ్చి కార్మికులను అక్కడినుంచి తరలించడానికి ప్రయత్నించగా కార్మికులు తీవ్రంగా ప్రతిఘటించారు. కార్మికులు చెత్తను తరలించే ట్రాక్టర్ ను అడ్డుకొని ట్రాక్టర్ ముందు బైఠాయించారు. పోలీసులు కార్మికులను బలవంతంగా తరలించడానికి ప్రయత్నించగా అందులో ఒక కార్మికుడు చెత్తను తింటూ నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు బలవంతంగా కార్మికుడి నుంచి చెత్తను లాగి పడివేశారు. పోలీసులు కార్మికులను అక్కడి నుంచి కార్యాలయం వద్దకు తరలించారు. అనంతరం మున్సిపల్ అధికారులు– ప్రజా ప్రతినిధులతో కలిసి రహదారిపై నెలకొన్న చెత్తను తరలించారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోనిస్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య బ్యాచ్ డేస్కాలర్ క్యాంపస్ లో స్పోర్ట్స్ మీట్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి, 4పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ప్రతాప రెడ్డి , ఎస్ ఐ చంద్రశేఖర్ హాజరై క్రీడా పథాకావిష్కరణ చేసి క్రీడా జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా ఆటపాటలలో కూడా తమ శ్యక్తి సామర్థ్యాలను నిరూపించుకోవడం వాళ్ళ పిల్లల మానసిక స్థాయి ఎంతో తెలుస్తుందని అలాంటి అవకాశాలను శ్రీ చైతన్య మేనేజ్మెంట్ చదువుతో పాటు క్రీడలల్లో కూడా సమాన అవకాశాలను కల్పించడంలో ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. 4వ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ప్రతాప రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరు తమ దేహ దారుడ్యాన్ని పెంచుకోవడానికి ఆటలు ఎంతగానో ఉపయోగపడుతాయని తద్వారా మానసికొల్లాసాన్ని పొంది చదువు పైన మరింత శ్రద్ద కనబరచడానికి పరోక్షంగా ఆటలు దోహదం చేస్తాయని అన్నారు.విద్యార్థులందరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. చైతన్య విద్యాసంస్థలు ఈ అవకాశాలను పిల్లలకు అందివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటల వళ్ళ మానసికంగా దృడంగా తయారవుతారని ఈ పరిపక్వత వల్ల చదువులోను మరియు జీవితంలోను ఎదురయ్యే ఆటుపోటులు సునాయాసంగా ఎదురుకుంటారని, ఆత్మ విశ్వాసంతో సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఎటువంటి క్షనికావేశంలో ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు అనంతరం ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బంగారు పథకాలు, సర్టిఫికెట్స్ అందజేశారు ఆ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, కోర్డినేటర్ రాధాకృష్ణ నాయడు, డీన్లు శ్రీనివాస్, రిషి, సతీష్, పీఈటీలులు రవిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విభజించి పాలిస్తున్నారు..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: సమాజంలో అధిక జనాభా కలిగిన బీసీ లకు జనాభా దామాషా న రాజ్యాధికారంలో సమాన వాటా కల్పిం చక, అగ్రవర్ణాలకు చెందిన నాయకులు పార్టీలు బీసీలను విభజించి పాలిస్తున్నారని, రాజ్యాధికా రంలో మన వాటా సాధించడానికి బీసీలం దరూ ఐక్యంగా నిలవాలని రాయ లసీమ బీసీ హక్కుల ఐక్యవేదిక సంఘం అధ్యక్షులు కొట్టాల శ్రీరాములు పేర్కొ న్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, అధికా రంలో తగు ప్రాధాన్యత సాధించడానికి బీసీలందరూ పార్టీలక తీతంగా ఐక్యంగా పోరాడాలన్నారు. అగ్రవర్ణాల ఆజ్ఞలకు, బెదిరింపులకు, బుజ్జ గింపులకు, ప్రలోభా లకు లొంగిపోయిన బీసీలు తమ ఉన్నత భవిష్యత్తును కోల్పో యే ప్రమాదం ఉందన్నారు. నేటికైనా మేల్కొని మన హక్కుల సాధన, అధికారంలో మన వాటా సాధించడానికి పోరాడడానికి ఇదే తగిన సమయముగా భావించి అందరూ నిలవాలన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రా హ్మణ సంఘం మండ ల



అధ్యక్షులు రాము, వాల్మీకి రిజర్వేషన్ సమితి, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మురళి. దాసరి గోపాల్, సురేష్ పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ బీ మండల పరిధిలోని తంగేడుకుంట గ్రామా నికి చెందిన బిసి సెల్ నాయకులు చింత వెంకటేష్, కు చెందిన నూతన గృహప్రవేశం లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. గృహప్రవే శంలో పాల్గొని కుటుం బ సభ్యులను పలక రించి, అలాగే నాయ కులు కార్యకర్తలు తో కలిసి, మాట్లాడారు. ఈయ న వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ భర్త మైనార్టీ నాయ కులు, షామీర్ భాష, అగ్రి బోర్డు చైర్మన్ లక్ష్మారెడ్డి, టౌన్ కన్వీ నర్, కోళ్ల కృష్ణారెడ్డి, సర్పంచ్ భర్త భారతి సిమెంట్ రఫీ, జయ సింహ, వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.





## రుద్రంపేట నుంచి సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలిన వైకాపా నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత నియోజకర్గం అనంత కేంద్రంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమానికి అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ నుంచి జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరాలివెళ్ళి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు.

## బార్లు, వైన్ షాపులు బంద్ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వీడుకోలు సందర్భంగా 30, 31వ తేదీలలో నగరంలో బార్లు, వైన్ షాపులు బంద్ చేయాలని, ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా చేయాలని సీపీఐ (యం. యల్) లిబరేషన్ పార్టీ, ఏఐఎస్ఎ, ఏఐసీసీటియు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (యం.యల్) లిబరేషన్ పార్టీ,ఏఐఎస్ఎ.నేషనల్ కౌన్సిల్ మెంబర్ అబ్దుల్ ఆలం మాట్లాడుతూ,2024,నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 31వ తేదీ యువత సంబరాల పేరుతో పలు ఘటనలు చోటుచేసుకునే అవకాశముంది, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్ తీయడము, ఇలాంటి చర్యల వలన సామాన్య ప్రజలు భయభ్రాంతులకు గురవుతారని, నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఏఐసీసీటియు,నాయకులు షామీర్,అనిల్, నరేష్,నరసింహ,మహబూబ్ వలి,దాదు, రోషన్, రఫీ తదితరులు పాల్గొన్నారు

## కొనసాగిన అంగన్వాడీల సమ్మె



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : అంగన్‌వాడీల 18వ రోజు సమ్మె సంధర్భం గా చిలమత్తూరులో సిఐటియు అధ్వర్యంలో తహశీలాద్ర్ కార్యాలయం ముందు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు నాయకులు లక్ష్మి నారాయణ, రామచంద్ర, చందు, మంజునాథ్ అంగాన్వాడీ సంఘం నాయకులు శోభ రాణి పద్మావతి, రామతులసి, ఈశ్వరమ్మ, బృందమ్మ, శారద, పుణ్యవతి, తదితరులు పాల్గోన్నారు.

## వికలాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు, వికలాంగ మహిళలకు, పురుషులకు ఉచిత ప్రయాణం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కోరారు. శుక్రవారం నాయన మాట్లాడుతూ వికలాంగుల ఉచిత ప్రయాణంలో భాగంగా ప్రత్యేకంగా వికలాంగుల కొరకే బస్సులను కేటాయించి వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత రెండు ప్రభుత్వాలు తీసుకోవాలని పెద్దన్న కోరారు. ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, విహెచ్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ ,విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు సొరప్ప ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా రెండవ సారి షేక్ ఇమామ్ వలి ఎంపిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా అనంతపురం నగరానికి చెందిన షేక్ ఇమామ్ వలి ని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ అన్నాదొరై గార్ల చేతుల మీదగా తన నియామక ఉత్తర్వులను అందుకున్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మధుసూదన్ రావు గారికి పుష్ప గుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నియామకాన్ని ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రెండవసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా మైనార్టీ కోటాలో అవకాశం కల్పించిన సందర్భంగా ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా ఉంటూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమస్యల పైన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాల్లో తన గళాన్ని వినిపిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడీల వేతనాలు పెంచే వరకు ఉద్యమం

**– సమ్మెకు సంఘీభావం తెలిపిన తెదేపా నాయకులు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. పట్టణంలోని రిజిస్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారంతో 18వ రోజుకు చేరింది. సమ్మెకు తెలుగుదేశం పార్టీ తమ వంతు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపింది. తెదేపా రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూరు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ నాగన్న సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 18 రోజులుగా అంగన్వాడీలో సమ్మె చేస్తున్నా వారి సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం సరియైన విధానం కాదని దేవినేని పురుషోత్తం గుర్తు చేశారు. గతంలో తెదేపా రెండు దఫాలుగా రూ.10,500ల కొరకు అంగన్వాడీల వేతనాన్ని పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ అంగన్వాడీ ప్రతినిధులు శ్వేత నాగు, జ్యోతి, ఝాన్సీ, రంగమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

## కొర్లకుంటలో టాస్క్ ఫోర్స్ టీమ్ పర్యటన



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శుక్రవారం జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. మరియు లెప్రోసి సర్వే కార్యక్రమంపై ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం దేమికేతి పల్లె పంచాయతి కోర్లకుంటలో వారు పర్యటించి స్కూల్ పిల్లలకు, కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు, గర్భవతులకు మరియు బాలింతలకు రక్త హీనత (హెచ్‌బి) పరీక్షలు నిర్వహించి నట్లు డాక్టర్ నికేష్ తెలిపారు. గతంలో ఆరోగ్య సిబ్బంది అందజేసిన నివేదికలను ప్రస్తుతం నిర్వహించిన రక్త పరీక్షల శాతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అందరిలో తేడాలు లేవని బాగున్నట్లు తెలియజేశారు. సిబ్బందిని సమావేశ పరిచి మాతా శిశు మరణాలు తగ్గించుటకు తెలుసుకోవాల్సిన చర్యలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డాక్టరు కుల్లాయప్ప నాయక్, పర్యవేక్షకులు గోపి, గోవిందప్ప, ఆరోగ్య సిబ్బంది మహేష్, లీలావతి, స్వర్ణ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలను మళ్లించకుండా.. జిబిసి రైతులను వైకాపా ప్రభుత్వం నిలువునా ముంచేసింది

**– ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : హెచ్ఎల్‌సి నుంచి తుంగభద్ర జలాలు ఆగిపోవడంతో జిబిసి కింద రూ. లక్షల్లో పెట్టుబడులు వెచ్చించి పంటలు సాగు చేసిన మిరప రైతును ఆదుకోవాల్సిన వైకాపా ప్రభుత్వం పంటలకు కృష్ణా జలాలను మళ్లించకుండా జిబిసి రైతును నిలువునా ముంచేసిందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. అంగన్వాడీలు చేపట్టిన 18వ రోజు సమ్మెలో భాగంగా శుక్రవారం శిబిరానికి వచ్చిన కేశవ్ వారికి సంఘీభావం తెలిపి విలేకరులతో మాట్లాడారు. జిబిసి కింద లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి దాదాపు 26వేల ఎకరాల్లో మిరప సాగు చేస్తే, పంటలకు కృష్ణా జలాలను మళ్లించకుండా ప్రభుత్వం వారిని నట్టేట ముంచేస్తుందని మండిపడ్డారు. రైతులు రాజకీయ ఇబ్బందులు పడకూడదన్న ఆలోచనతో హంద్రీనీవా సుజల స్రవంతి నుంచి కృష్ణా జలాలను ఇవ్వాలని రైతులు డిమాండ్ చేసిన క్రమంలో, తుంగభద్ర జలాలు ఆగిపోయిన ఎలాంటి జోక్యం చేసుకోకుండా 15 రోజులపాటు ప్రతిపక్ష తెదేపా మౌనం పాటించిందని గుర్తు చేశారు. కేవలం రైతులకు నైతిక మద్దతు ఇస్తూ, వారిలో ధైర్యాన్ని నింపి అధికారులపై తమ వంతు ఒత్తిడి తెచ్చినట్లు కేశవ్ పేర్కొన్నారు. చలనం లేని స్థితిలో, ప్రభుత్వ యంత్రాంగం కదిలి వస్తుందని భావనతో రైతుల పక్షాన రోడ్డెక్కి ధర్నాలో భాగంగా జాతీయ రహదారిని తెదేపా రైతుల పక్షాన దిగ్బంధం చేస్తే వైకాపా నాయకులు ఎక్కడో కాలువ బలవంతంగా తెగ్గొట్టి అరకొర సాగునీరు ఇచ్చినట్లు రైతులను మోసగించారని దుయ్యబట్టారు. అక్కడ రైతులను రెచ్చగొట్టి రెండు గ్రామాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ఒక గ్రామానికి సరిపడే నీటిని 14 గ్రామాలకు తరలించే ప్రయత్నం అర్ధరహితమని, జి బి సి రైతాంగాన్ని మోసగించే ప్రయత్నంలో భాగమేనని కేశవ్ మండిపడ్డారు. డి 2 తుమ్మలో ముళ్ళ కంపలు తొలగించి సాగునీరు వదిలితే పంటలకు నీరు పారే పరిస్థితి అని, ఆదిశగా



చర్యలు చేపట్టకపోవడం ప్రభుత్వ చేతకానితనంగా విమర్శించారు. ముఖ్యమంత్రి, అధికారులతో మాట్లాడినట్లు, జిల్లా కలెక్టర్ కు సలహాలు ఇచ్చినట్లు చెప్పే మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి రైతులకు సాగునీరు ఎందుకు ఇవ్వలేకపోయారని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నట్లు ఎమ్మెల్యే కేశవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు, జంగడి గోవిందు, ప్యారం కేశవానంద, పాతపేట గోవిందు, సుంకన్న, మోపిడి కేశన్న, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ నాగన్న, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్, సుదర్శన్, నిమ్మల ప్రసాద్, ప్రతాప్, తాజుద్దీన్, రహంతుల్లా కండక్టర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# శాంతిపురం, కుప్పంలో

## చంద్రబాబు పర్యటన దృశ్యాలు

